APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 28-02-2025 | సంపుటి : 15 | సంచిక : 219 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్



జిల్లాలో ఓటర్లకు ప్రలోభాలు 3లో



హన్మకొండలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం 6లో

## తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు

- వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ
- దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు సాధించాం
- హెచ్‌సిఎల్ టెక్ క్యాంపస్ ప్రారంభించిన సిఎం రేవంత్



**హైదరాబాద్- నీలగిరివార్త :**
దేశంలోనే తెలంగాణ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరని, 2025వ సంవత్సరంలోనే దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు సాధించామని, తెలంగాణ వన ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. ఇవి, బయోటెక్ సహా తదితర రంగాల్లో హైదరాబాద్ అగ్రగామిగా ఉందని ప్రశంసించారు. మాదాపూ-ర్‌లో హెచ్‌సిఎల్ టెక్ నూతన క్యాంపస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసంగించారు. నూతన హెచ్‌సిఎల్ క్యాంపస్ ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా మారిందని కొనియాడారు. దేశంలోనే తెలంగాణ, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాదిలోనే దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని

మిగతా 2వ పేజీలో...

## పనులపై అవగాహన లేక ఇతరులపై నిందలు

- నిపుణులను సంప్రదించకుండానే ఎస్ఎల్‌బీసీ పనులు
- ఎస్ఎల్‌బీసీ ఘనటకు సీఎం రేవంత్‌దే పూర్తి బాధ్యత : కేటీఆర్



**హైదరాబాద్- నీలగిరివార్త :**
సీఎంకు ఏపని ఎలా చేయాలో తెలియక ఇతరులపై ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. పదేళ్ల నాటి ప్రా-జెక్టు పనులను నిపుణులను సంప్రదించకుండానే ప్రారంభించారని, 8 మంది కార్మికులు టన్నెల్ చిక్కుకోవడానికి అదే కారణమైందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఇతరులను నిందించడం మానుకుని పనిపైన దృష్టిపెట్టాలని సూచించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో 8 కార్మికులు చిక్కుకున్న ఘటనకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌ను నిందించడంపై కేటీఆర్ స్పందించారు. రేవంత్ రెడ్డికి పని చేతగాదని మండిపడ్డారు. 'ఆయనకు ఎలా పని చేయాలో తెలియకపోతే ఇతరులపై ఆరోపణలు చేయడం సులభంగా ఉంటుందని ఎద్దేవా చేశారు. పదేళ్ల కిందటి ప్రాజెక్టు పనులను నిపుణులను, ఇంజినీర్లను సంప్రదించకుండానే మొదలుపెట్టారని విమర్శించారు. అదే ఇప్పుడు 8 మంది కార్మికులు టన్నెల్‌లోపల చిక్కుకోవడానికి కారణమైంది' అని కేటీఆర్ ఆరోపించారు. కార్మికులు టన్నెల్ చిక్కుకుని ఇన్నిరోజులవుతున్నా

మిగతా 2వ పేజీలో...



## తెలంగాణలో మిస్‌వరల్డ్ పోటీలు

- మే 7 నుంచి 31 వరకు గ్రాండ్ ఫినాలె
- వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా పాల్గొననున్న దేశాలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
మిస్ వరల్డ్ పోటీలు అంటే ప్రపంచంలోనే ఓ అరుదైన, అద్వితీయమైన వేడుక. వివిధ దేశాల నుంచి సుందరీమణులు పాల్గొనే ఈ వేడుకలకు ఈసారి తెలంగాణలోని హైదరాబాద్ వేదిక కానుంది. ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వడం అనే మాట వింటుంటేనే హైదరాబాద్ జోష్ పెంచుతుంది. ఒక్కసారి ప్రపంచం దేశాలన్ని హైదాబాద్ వైపు చూపుతిప్పుకునే ఆ రోజు అతి చేరువలోనే ఉంది. ఈ ఏడాది ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్‌లో చెయ్యాలని నిర్వాహకులు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. దీంతో 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటడానికి తెలంగాణకు ఇదొక గొప్ప అవకాశం కానుంది. తెలంగాణ ఖ్యాతిని

మిగతా 2వ పేజీలో...

## ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో ప్రభుత్వం

- నీటిని తరలించుకుపోతున్నా పట్టించుకోని వైపనం
- సొరంగం పనుల్లో కానరాని పురోగతి
- ఆందోళనకు దిగిన బిఆర్ఎస్..
- అడ్డుకున్న పోలీసులు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



**నాగర్‌కర్నూలు- నీలగిరివార్త :**
ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లోకి వెళ్లేందుకు తమకు అనుమతి ఇవ్వలేదన్నారు. 'సహాయక చర్యలకు ఇబ్బంది అవుతుందని ఇన్ని రోజులు రాలేదు. ఆరు రోజులు గడిచినా చిక్కుకుపోయిన వారి ఆచూకీపై ఇప్పటికీ స్పష్టత లేదని అన్నారు. వారి కుటుంబాలు ఆందోళన చెందుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఎస్ఎల్‌బీసీ కోసం ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.3,300 కోట్లు ఖర్చు పెడితే.. భారాస ప్రభుత్వం రూ.3,900 కోట్లు ఖర్చు చేసింది. ఏపీ ప్రభుత్వం అక్రమంగా కృష్ణా జలాలు తరలించుకుపోతోంది. మన నీటిని ఏపీ తరలించుకుపోతుంటే ప్రభుత్వం ఆపటం లేదన్నారు. రాష్ట్ర ప్రాజెక్టులను కేంద్ర బోర్డుకు అప్పగించేందుకు ఆనాడు భారాస ప్రభుత్వం అంగీకరించ లేదన్నారు. గోదావరిపై ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తుంటే కాంగ్రెస్ సర్కారు నోరెత్తటం లేదు. కృష్ణా జలాలపై మేం నిలదీసిన తర్వాత కేఆర్ఎంబీ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేశారు. రాష్ట్ర హక్కులను

మిగతా 2వ పేజీలో...

## మెట్రోను అడ్డుకున్నట్లు రుజువు చేస్తారా

- కేంద్రాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా
- సిఎం రేవంత్ స్థాయిని మరిచి విమర్శలు
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ఎవరిని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారు...ఎవరిని మీరు విమర్శిస్తున్నారని సిఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండి పడ్డారు. మెట్రో రెండోదశను అడ్డుకున్నట్లు ర-ుజువులు చూపాలని సవాల్ చేశారు. విస్తరణకు పైసా లేకున్నా పనులు ఎలా చేపడతారని కూడా ఎదురు ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. తాను ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. సీఎంగా ఉన్న వ్యక్తి అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకి సీఎం కావడం రాష్ట్ర ప్రజల దురదృష్టం. కేంద్ర ప్రభుత్వానికి ఒక విధానం ఉంటుంది.. దానికి అనుగుణంగానే వ్యవహరిస్తారు. రేవంత్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ దుందుడుకుగా వ్యవహరిస్తున్నారు. కేంద్రం నుంచి డబ్బులు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని ఎన్నికల్లో చెప్పారా?' అని కిషన్‌రెడ్డి నిలదీశారు. తెలంగాణకు సిఎం రేవంతా లేక తానా అని ప్రశ్నించారు. ప్రధాని మోడీ నాయకత్వంలో మైనింగ్‌లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని కేంద్ర గనుల శాఖ మంత్రి

మిగతా 2వ పేజీలో...



## రెండుమూడు నెలల్లో టన్నెల్ పనుల పునఃప్రారంభం

- సహాయక చర్యల పూర్తికి యుద్ధప్రాతిపదికన చర్యలు
- జగన్‌తో అంటకాగి నీటి చౌర్యానికి సహకరించిన బిఆర్ఎస్
- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
రెండు, మూడు నెలల్లో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు పునః ప్రారంభిస్తా మని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేస్తామని అన్నారు.. పదేళ్లపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ అనుమతుల గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. అప్పుడు మాట్లాడని నేతలు ఇప్పుడు మాట్లాడటం విడ్డూరంగా ఎందని విమర్శించారు. మాజీ మంత్రి హరీష్‌రావు మాటలు పూర్తి అబద్దాలు, గొబెల్స్ ప్రచారమేనని విమర్శించారు. ఎస్ఎల్బీసీ ద్వారా 30 టీఎంసీలు గ్రావిటీ ద్వారా వస్తుంటే బీఆర్ఎస్

మిగతా 2వ పేజీలో...

### నేడు అసెంబ్లీ ముందుకు ఎపి బడ్జెట్

- తొలిసారి బడ్జెట్ ప్రవేశ పెడుతున్న కేశవ్
- సూపర్ సిక్స్ పథకాలపై సర్వత్రా ఆసక్తి





2లో

### సర్కారీ భాగ్యలక్ష్మీ!

2లో

- దేవాదాయశాఖకు చార్మినార్ భాగ్యలక్ష్మీ ఆలయం
- ఇకనుంచి లెక్కలు చెప్పాల్సిందే..!



### ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారంపై ప్రభుత్వం చొరవ

- వివాదాల పరిష్కారానికి అంగీకారం
- ఎమ్మార్ ప్రతినిధులతో సిఎం రేవంత్ సమీక్ష

2లో



## తెలంగాణ ప్రాజెక్టుల బాధ్యత కిషన్ రెడ్డిదే

- రాష్ట్ర ప్రాజెక్టులపై అనేకమార్లు కేంద్రానికి నివేదించాం
- గత పదేళ్లలో కాలయాపన చేసిన బిఆర్ఎస్
- మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు



**సిద్దిపేట- నీలగిరివార్త :**
తెలంగాణలోని ప్రాజెక్టులు పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న తమ నాయకుడిని బీఆర్ఎస్ పార్టీ సంప్రదించలేదని రాష్ట్రానికి ఏం కావాలో అడగలేదని.. ప్రధాని వస్తే కేసీఆర్ కలవడంలేదని ఏదేదో చెప్పి కాలం గడిపారని చెప్పారు. తెలంగాణ ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎంపీలు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని చాలాసార్లు కలిసి అడిగామని గుర్తుచేశారు. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అనే సంబంధాల దృష్ట్యా రాష్ట్రానికి అవసరమైన అన్ని ప్రాజెక్టులు అడుగుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం హుస్నాబాద్ టౌన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్రానికి రావాల్సిన ఏ ప్రాజెక్టు రాకపోయినా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇప్పటి వరకు మెట్రో మలిదశ , మూసీ, ఓఆర్ఓఆర్, ట్రిపుల్ ఆర్ , హైదరాబాద్ తాగునీటి సమస్య ఇతర కార్యక్రమాలకు సంబంధించి ఉపాధి అవకాశాలు మెరుగుపడే అంశాలకు సంబంధించి అనేకమైన ప్రాజెక్టులు కేంద్రానికి సమర్పించామని తెలిపారు. కేంద్రం తెలంగాణ రాష్ట్ర విభజనకు సంబంధించిన హామీలు నెరవేర్చాల్సి ఉందని అన్నారు. కిషన్ రెడ్డి రాష్ట్రానికి నిధులు తేకపోతే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ వేరు కాదని గమనించాల్సి వస్తోందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తి అని ముందు నుంచి చెబుతున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్‌గా తీసుకున్న కుల సర్వేపై మొదటి వారంలో శాసన సభలో

మిగతా 2వ పేజీలో...

## అబద్ధాలు పదేపదే చెబితే నిజాలు కావు

- పచ్చి అబద్ధాలతోనే సీఎం రేవంత్‌రెడ్డి పాలన
- హైడ్రాతో కూలిపోయిన రియల్ఎస్టేట్ రంగం
- రాష్ట్రంలో పడిపోతున్న ఆదాయం : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్- నీలగిరివార్త :**
రాష్ట్ర ప్రజలకు పదేపదే అబద్దాలు చెబితే అవి నిజాలు అవిపోతాయని సీఎం రేవంత్‌రెడ్డి భ్రమిస్తున్నారని.. కానీ అలా ఎప్పటికీ కావనే నిజాన్ని ఆయన గుర్తించాలని ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేశా-రు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు.నెలకు రూ.6500 కోట్ల వడ్డీ కడుతున్నామని అబద్ధాలు చెబుతున్న సీఎం.. కాగ్ నివేదిక ప్రకారం ఏనెల కూడా రూ. 2600 కోట్లకు మించి వడ్డీ కట్టలేదని పేర్కొన్నారు. మరి రూ. 6500 కోట్లు కడుతున్నామని సీఎం ఎందుకు అబద్దాలు చెబుతున్నారు..? అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కనీసం ఇప్పుడైనా నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆదాయంపై కూడా రేవంత్ రెడ్డి తప్పుడు లెక్కలు చెబుతున్నారని ఆరోపించారు. ప్రతీ నెల 18 వేల కోట్ల ఆదాయం వస్తున్నదని సీఎం చెబుతున్నారు. కానీ కాగ్ ప్రకారం 12 వేల కోట్లకు మించి ఈ ఏడాది ఆదాయం రాలేదన్నారు. మరి ఈ అబద్ధలు లెక్కలు ఎందుకు చెప్తున్నట్లు..? ఎవరిని మభ్యపెట్టడానికి చెబుతున్నారు..? అని కవిత ప్రశ్నించారు. ఆదాయం పడిపోవడానికి ప్రధాన కారణం హైడ్రా అని తేల్చిచెప్పారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా 18 వేల కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేసిందన్నారు. కానీ హైడ్రా విధ్వంసం వల్ల దాని ద్వారా ఆదాయం 5800 కోట్లకు పడిపోయిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎస్ఎల్బీసీ పనులే జరగలేదని సీఎం పచ్చి అబద్దాలు చెబుతున్నారని తెలిపారు. కేసీఆర్ విశాల హృదయం తెలవాలంటే ఎస్ఎల్బీసీ విషయంలో అర్థమవుతుందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఈ ప్రా-జెక్టుపై కేసీఆర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ విషయంలో అప్పటి ప్రతిపక్ష నేత జానా రెడ్డిని ముందుపెట్టి కాంట్రాక్టర్‌కు 100 కోట్లు అడ్వాన్స్ కేసీఆర్ ఇచ్చారన్నారు. కరోనా తర్వాత కాంట్రాక్టర్ పనులు చేపట్టలేమంటే మళ్లీ 100 కోట్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు 30 ఏళ్లలో ఈ ప్రాజెక్టుపై పెట్టిన ఖర్చు 3340 కోట్లు. కానీ కేవలం 10 ఏళ్లలో కేసీఆర్ పెట్టిన ఖర్చు 3890 కోట్లు. ఇంత ఖర్చు పెట్టి 11 కీమీ మేర టన్నెల్ తవ్విస్తే

మిగతా 2వ పేజీలో...

# మెట్రోను అడ్డుకున్నట్లు రుజువు చేస్తారా

**మొదటిపేజీ తరువాయి..**



కిషన్ రెడ్డి చెప్పారు. గనుల శాఖలో నూతన పాలసీ తీసుకొచ్చామని.. 12 ఖనిజాల రాయల్టీని పెంచామని తెలిపారు. ఈ ఏడాది జీఎస్ఐ 448 ప్రాజెక్టుల్లో గనుల అన్వేషణ చేపట్టిందని పేర్కొన్నారు. గనుల అన్వేషణలో ప్రైవేట్ రంగాన్ని కూడా భాగస్వామ్యం చేసున్నామని.. ఇందులో భాగంగానే ఈ ఏడాది 12 ప్రైవేట్ కంపెనీలు గనుల అన్వేషణలో భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. ఆఫ్ షోర్ ఏరియాలో ఖనిజాల ఉత్పత్తిని పెంచుతున్నామన్నారు. పలు ఆఫ్ షోర్ మినరల్స్ గుర్తించి వేలం వేయబోతున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 103 బ్లాకుల గనులను వేలం వేశాయని.. ఈ వేలం ప్రక్రియలో 14 రాష్ట్రాలు భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్??పై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డే అడ్డుకున్నారు. తన మిత్రుడు కేసీఆర్ పదేళ్లలో చేయని పని ఇప్పుడు చేస్తే రేవంత్‌రెడ్డికి పేరొస్తుందనే అలా చేశారని రేవంత్ ఆరోపించారు. నాకు రాష్ట్ర ప్రయోజనాల కంటే పేరు ముఖ్యం కాదు. కావాలంటే అనుమతులు, నిధులు తెప్పించి ఆ పేరును కిషన్‌రెడ్డినే తెచ్చుకోమనండి. నేను కూడా ఆయన పేరే ఊరూరా ప్రచారం చేస్తా. సన్మానం చేసి గండపెండేరం తొడుగుతా. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన 5 ప్రాజెక్టులకు సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విన్నవించాం. వాటికి అనుమతులు, నిధులు తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లదే. లేకపోతే వారిద్దరూ గుజరాత్‌కో.. ఇంకో రాష్ట్రానికో వెళ్లిపోవాలి. తెలంగాణలో వారికి తిండి దండగ' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దీనికి కిషన్ రెడ్డి ఘాటుగా బదులిచ్చారు.

## ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి..**

కాపాడటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇదిలావుంటే బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున మందీమార్బలంతో టన్నెల్ వద్దకు రావడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అయితే ఆరు రోజుల తర్వాత తీసింది కేవలం ట్టటెడు మట్టి మాత్రమేనని హరీష్ రావు అన్నారు. 8 మంది ప్రాణాలు కాపాడటం పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా.. అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అవినీతి, నిర్లక్ష్యంతో 15 నెలల్లోనే 4 ప్రాజెక్టులు కూలిపోయినయ్. ప్రమాద ఘటనలో చిక్కుకున్న 8 మంది కార్మికుల ప్రాణాలు కాపాడే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఆరు రోజులైనా ఇప్పటి వరకు సరైన డైరెక్షన్ లేదు. మంత్రులు పొద్దున వస్తున్నారు.. సాయంత్రం పోతున్నారు.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఏమైనా టూరిస్ట్ ప్లేసా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇక ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఏపీ ప్రభుత్వం అక్రమంగా కృష్ణా జలాలు తరలించుకుపోతోంది. మన నీటిని ఏపీ తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం ఆపడం లేదు.రాష్ట్ర హక్కులను కాపాడటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఆయన వెంట మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, శ్రీనివాసగౌడ్, నిరంజన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ప్రాజెక్టుల బాధ్యత కిషన్ రెడ్డిదే

**మొదటిపేజీ తరువాయి..**

చట్టం చేసి రాజకీయ విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చేసే తీర్మానాన్ని చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్రం ఎప్పుడైతే ఈబీసీకి సంబంధించి షెడ్యూల్లో మార్చుకున్నారో అదేవిధంగా దీనిని కూడా దాని మాదిరిగానే మార్చాల్సిందేనని.. రాజకీయ కారణం చూపిస్తే సరిపోదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గుజరాత్‌లో ప్రధాని మోదీ స్టేట్మెంట్ ఉంది దాని మాదిరిగానే రిజర్వేషన్లు ఇస్తున్నామని అన్నారు. కొంతమంది నేతలు తప్పుడు ప్రచారాలు చేసి మత పరమైన పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. పాకిస్తాన్ - ఇండియా అంటూ నేతలు రెచ్చగొడుతున్నాని ధ్వజమెత్తారు. తమకు తెలంగాణ ప్రయోజనాలు ప్రజల అభివృద్ధి ముఖ్యమని స్పష్టం చేశారు. తమిళనాడులోఎన్ని రాజకీయ విభేదాలు ఉన్న అభివృద్ధి ప్రయోజనాలు విషయంలో అందరూ ఒక్క మాట మీదనే ఉంటారని చెప్పారు. తెలంగాణకు సంబంధించిన ప్రయోజనాల విషయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో కేంద్రంలో ఉన్న బీజేపీ కలిసి వచ్చి పెద్దన్న పాత్ర పోషించి నిధులు కేటాయించే ప్రయత్నం చేయాలని కోరారు. అది కేంద్ర ప్రభుత్వం బాధ్యతని.. లేదంటే తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మాజీ మంత్రి కేటీఆర్ మాటలు వింటే నవ్వవస్తోందని విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ ఓడిపోతే ట్వీట్ చేస్తున్నారు.. పంటలు ఎండిపోతే ట్వీట్ చేస్తున్నారని చెపారు. తమ ప్రభుత్వం తాగు, సాగు నీటికి చర్యలు తీసుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# అబద్ధాలు పదేపదే చెబితే నిజాలు కావు

**మొదటిపేజీ తరువాయి..**

ముఖ్యమంత్రి అబద్దాలు చెబుతున్నారని కవిత మండిపడ్డారు. సొంత జిల్లాలో సొంత ఊరు పక్కన విపత్తు జరిగితే పట్టించుకోకుండా సీఎం ఢిల్లీ వెళ్లారన్నారు. 8 మంది ప్రాణాలు చిక్కుకుంటే ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారానికి వెళ్లడం సరికాదన్నారు. ఉత్తరాఖండ్‌లో టన్నెల్‌లో కార్మికులు చిక్కుకుంటే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వెళ్లి వాళ్ల ప్రాణాలతో బయటపడేవరకు అక్కడే ఉన్నారని గుర్తుచేశారు. కానీ మన ముఖ్యమంత్రికి సోయి లేదు.. ఐరన్ లెగ్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నాలుగు ప్రాజెక్టులు కొట్టుకుపోయాయన్నారు. సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిపోతే ఇప్పటికీ అతీగతీ లేదు.. ఖమ్మం జిల్లాలో పెద్దవాగు మీద మొత్తం ప్రాజెక్టు కొట్టుకుపోతే ప్రభుత్వం స్పందించలేదని దుయ్యబట్టారు. మెఘా కృష్ణా రెడ్డి కడుతున్న ప్రాజెక్టుల గురించి మాట్లావద్దన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. సుంకిశాల ప్రాజెక్టు మీద ఒకరు ఆర్టీఐ వేస్తే దేశ భద్రతకు సంబంధించిన విషయం కాబట్టి జవాబు ఇవ్వమని ప్రభుత్వం చెప్పింది అని కవిత గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు ముఖ్యమా కాంట్రాక్టర్లు ముఖ్యమా..? అని నిలదీశారు.

## ఎస్ఎల్‌బీసీ వద్దకు వెళ్లనీయకుండా హరీశ్‌రావును అడ్డుకున్న పోలీసులు

**మహబూబ్‌నగర్ - నీలగిరివార్త :**

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు వద్దకు మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, బీరం హర్షవర్ధన్ రెడ్డితో పాటు పలువురు నేతలు చేరుకున్నారు. అయితే సొరంగంలోకి వెళ్లనీయకుండా హరీశ్‌రావు బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో హరీశ్‌రావు, ఇతర నాయకులు రోడ్డుపైనే బైఠాయించిన నిరసన తెలిపారు. పోలీసుల తీరుపై హరీశ్‌రావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనను పరిశీలించేందుకు మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్ నుంచి గురువారం బయల్దేరిన సంగతి తెలిసిందే. కల్వకుర్తిలో బీఆర్ఎస్ నేతలతో కలిసి హరీశ్‌రావు టీ తాగారు. అనంతరం అక్కడ్నుంచి నేరుగా ఎస్ఎల్బీసీ సొరంగం వద్దకు చేరుకున్నప్పటికీ.. లోపలికి పోలీసులు అనుమతించడం లేదు. భారీగా పోలీసులు మోహరించారు. మీడియాపై కూడా పోలీసులు ఆంక్షలు విధించారు.

# ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారంపై ప్రభుత్వం చొరవ

- **వివాదాల పరిష్కారానికి అంగీకారం**
- **ఎమ్మార్ ప్రతినిధులతో సిఎం రేవంత్ సమీక్ష**

**హైదరాబాద్- నీలగిరివార్త :**

ఎమ్మార్ ప్రాపర్టీతో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. వారి న్యాయకమిటీ అందించే సూచనలు,సలహాలు స్వీకరిస్తామని తెలిపింది. వివిధ కేసులతో పెండింగ్‌లో ఉన్న తమ ప్రాజెక్టుల వివాదాలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించింది. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మార్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఎమ్మార్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలబ్బర్, భారత్ లో యూఏఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎమ్మార్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్, ఆ కంపెనీ ఇంటర్నేషనల్ అ్గ÷ర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి,పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి,



ఈ సమావేశంలో పాల్గొన్నారు. 2001లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయ్‌కు చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్లో కన్వెన్షన్ సెంటర్, హోటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాలు తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంది. ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయి. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2015 అక్టోబర్‌లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మార్ ప్రాపర్టీస్ కు సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి ఛీఫ్ సెక్రెటరీ సారధ్యంలో అయిదుగురు సెక్రెటరీల కమిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు కేంద్ర విదేశాంగశాఖ, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియాకూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఎమ్మార్ ప్రతినిధులతో జరిగిన చర్చల సందర్భంగా ఈ అంశాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జ్ షీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్నంగా పరిశీలించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు 2015లో చీఫ్ సెక్రటరీ నేతృత్వంలో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. న్యాయ వివాదాలను అధ్యయనం చేయడానికి, సామరస్య పూర్వక పరిష్కారం చేసుకోవడానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధులు ప్రతిపాదించగా, వారి ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమోదించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ వారితో సంప్రదింపులు జరిపి తదుపరి సూచనలు, సలహాలు అందిస్తుందని చెప్పారు.

# నేడు అసెంబ్లీ ముందుకు ఎపి బడ్జెట్

- **తొలిసారి బడ్జెట్ ప్రవేశ పెడుతున్న కేశవ్**
- **సూపర్ సిక్స్ పథకాలపై సర్వత్రా ఆసక్తి**

**అమరావతి- నీలగిరివార్త :**

ఏపీ బ్జడెట్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. 28న శుక్రవారం ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తన తొలి బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నారు. ఇప్పటికే వివిధ శాఖలతో ఆయన సమీక్షించారు. తొలి పూర్తిస్థాయి బడ్జెట్ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ బడ్జెట్‌కు ముఖ్య లక్ష్యం రాష్ట్ర వృద్ధి రేటు 15 శాతం సాధించడం, 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందడమే. ఇందుకోసం మూలధన వ్యయాన్ని పెంచుతూ, దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇకపోతే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను ముందుకు తీసుకుని వెళ్లాల్సి ఉంది. అలాగే హామీలను అమలు చేస్తామని సిఎం చంద్రబాబు కూడా ప్రకటించారు. పట్టణ పునరుద్ధరణ ప్రాజెక్టులు, మెరుగైన రహదారి కనెక్టివిటీ, పరిశ్రమల వృద్ధి, పునరుత్పత్తి శక్తి రంగాల్లో పెట్టుబడులు బ్జడెట్‌లో ముఖ్య ప్రాధాన్యత పొందనున్నాయి. ముఖ్యంగా డిజిటల్ గవర్నెన్స్, ఐటీ హబ్‌ల అభివృద్ధి, తయారీ పరిశ్రమల వృద్ధి తదితర రంగాల్లో ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ




పథకాలతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర బడ్జెట్‌లో విద్య, ఆరోగ్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. పాఠశాలల మౌలిక సదుపాయాల మెరుగుదల, ఉచిత ఆరోగ్య సంరక్షణ పథకాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల బలోపేతం అన్నవి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. తమ పథకాల అమలుకు తగినంత నిధులు కేటాయించడమే కాకుండా, వాటి ఆర్థిక ప్రభావాన్ని సమీక్షించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల అమలుకు పెద్దపీట వేస్తోంది. సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2.0, సామాజిక భద్రతా పెన్షన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ కీలకమైనవి. వీటిలో కొన్నింటిని ఇప్పటికే అమలు చేస్తున్నారు. మరికొన్నింటిని త్వరలోనే అమలు చేస్తామని ప్రకటించారు. ఈ హామీల అమలుకు భారీగా నిధులు కేటాయించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నా, సంక్షేమ పథకాలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధాని అభివృద్ధిని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రబాబు ప్రభుత్వం మూడేళ్లలో రూ.60,000 కోట్ల వ్యయంతో అమరావతిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వరల్డ్ బ్యాంక్, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి రూ.30,000 కోట్ల పైగా రుణాలకు హామీ తెచ్చుకున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ సందర్భంగా దీనిపై మరింత స్పష్టత ఇవ్వనుంది. ఆర్థిక శాఖకు 28 శాఖల బడ్జెట్ సమీక్షలు పూర్తి కావడంతో, మంత్రులంతా తమ శాఖలకు అధిక నిధులు కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇరిగేషన్ మంత్రిత్వ శాఖ మాత్రమే రూ.37,000 కోట్లు కోరగా, ప్రభుత్వం రూ.27,000 కోట్లు కేటాయించేందుకు సిద్ధంగా ఉంది. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే ఈ పూర్తి స్థాయి బ్జడెట్, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని స్థిరపరిచేలా, సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పరిశ్రమల పెట్టుబడులకు సమతుల్యత కల్పించేలా ఉండబోతోందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

## మొత్తం 18,180 మందికి రూ.6వేల చొప్పున జమ

**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణలో ఉపాధి కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసింది. ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నిధులు జమ అయ్యాయి. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో ప్రభుత్వం నిధులను జమ చేసింది. మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ అయ్యాయి. అయితే ఆ తర్వాత మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇంది రమ్మ ఆత్మీయ భరోసా నిలిచిపోయింది. కానీ.. ఎన్నికల కోడ్ అమలులో లేని



జిల్లాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. మంత్రి వినతిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించింది సర్కార్. 66,640 మంది కూలీల ఖాతాల్లో రూ.39.74 కోట్లు జమ అయ్యాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 83,420 మంది ఉపాధి కూలీలకు రూ.50.65 కోట్లను తెలంగాణ ప్రభుత్వం చెల్లించింది. ఎన్నికల కోడ్ ముగియగానే లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించనుంది సర్కార్. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దదిక్కుగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఉపాధి కూలీలకు ఆర్థిక చేయూత కల్పిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఒక సీజన్‌కు 6000 రూపాయలు చొప్పున కూలీలకు భరోసా కల్పిస్తోంది. డీబీటీ పద్ధతిలో ఉపాధి కూలీల ఖాతాల్లోకి నేరుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం జమ చేస్తోంది.

# సర్కారీ భాగ్యలక్ష్మీ!

- **దేవాదాయశాఖకు చార్మినార్ భాగ్యలక్ష్మీ ఆలయం**
- **ఇకనుంచి లెక్కలు చెప్పాల్సిందే..!**

**హైదరాబాద్- నీలగిరివార్త :**

పాతబస్తీలోని ఛార్మినార్‌ను ఆనుకుని ఉన్న భాగ్యలక్ష్మి ఆలయం అంటే తెలుగు రాష్ట్రాల్లో ప్రతీ హిందువుకూ ఓ సెంటిమెంట్. మైనార్టీలు అధికంగా ఉన్న ప్రాంతంలో ఏర్పాటైన ఆలయం కావడం వల్లనో, లేక కోరిన కోర్కెలు తీర్చే మహిమగల దేవతగా పేరొందడం వల్లనో, భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయం దర్శానికి నిత్యం భక్తులు భారీగా తరలివస్తుంటారు. అంతే కాదు బీజేపీ కేంద్ర పెద్దలు అమిత్ షా, నడ్డా వంటి కీలక నేతలు సైతం హైదరాబాద్ వచ్చారంటే తప్పకుండా ఛార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకోకుండా వెళ్లరు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం బీజేపీ నేతలకు ఆనవాయితీగా వస్తోంది. అంతేకాదు ఇటీవలకాలంలో పొలిటికల్ పార్టీల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లకు, ప్రమాణాలకు భాగ్యలక్ష్మీ ఆలయం వేదికగా మారింది. అంతలా హిందువుల సెంటిమెంట్ ఈ ఆలయంతో పెనవేసుకుని ఉంది. హిందూ, ముస్లింల ఐక్యతతోపాటు, మత విద్వేషాలు చెలరేగకుండా చూడాల్సిన సున్నితమైన ప్రదేశం కూడా ఈ భాగ్యలక్ష్మి ఆలయం. ఇంతలా ప్రధాన్యత ఉన్న భాగ్యలక్ష్మి ఆలయం తాజాగా దేవాదాయశాఖ ఆధీనంలోకి వెళ్లనుంది. ఇకపై హైదరాబాద్ పాత బస్తీలో చార్మినార్ భాగ్యలక్ష్మీ ఆలయ నిర్వహణ దేవాదాయశాఖ పరిధిలోకి రానుంది. ఈ మేరకు




దేవాదాయ శాఖను ట్రైబ్యూనల్ ఆదేశిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. భాగ్యలక్ష్మీ ఆలయ చరిత్ర గురించి మాట్లడుకుంటే..1960 సంవత్సరంలో చార్మినార్ వద్దనున్న ఈ అమ్మవారి ఆలయ పరిధిలో బస్సు ప్రమాదం జరగడంతో అమ్మవారి విగ్రహం కూలిపోయింది. స్థానిక భక్తులు విరాళాలు సేకరించి అమ్మవారి విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించారు. అంతకుముందు పోచమ్మ పేరుతో ఉన్న అమ్మవారి పేరును అప్పటి నుంచి భాగ్యలక్ష్మీ అమ్మవారిగా మార్చారు. అలా నాటి నుంచి ఆలయ నిర్వహణ బాధ్యతలు చూసే మహంత్ రామ్‌చంద్ర దాసు, ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజ్ మోహన్ దాసు అనే వ్యక్తిని పూజారిగా నియమించారు. టెంపుల్ ట్రస్టీ మీద గతంలో ఉన్న సుప్రీంకోర్టు తీర్పు కారణంగా హెరిడెటరీ ట్రస్టీ ఆర్డర్స్‌తో ఆలయాన్ని తన ఆధీనంలోకి తీసుకొని ఆదాయాన్ని రాజ్ మోహన్‌దాసు ఒక్కరే అనుభవిస్తూ వచ్చారు. దీనిపై మహంత్ రామ్‌చంద్ర దాసు కుమార్తె భాగ్యలక్ష్మీ ఆలయం అజామాయిషీ చేస్తున్న వారిపై కోర్టును ఆశ్రయించారు. కోట్లాది రూపాయాల ఆలయ నిధులను ప్రస్తుత నిర్వాహకులు దుర్వినియోగం చేస్తున్నట్టు సాక్ష్యాధారాలను కూడా ట్రిబ్యునల్ దృష్టికి తీసుకెళ్లడంతో భాగ్యలక్ష్మీ ఆలయాన్ని దేవాదాయ శాఖకు అప్పగించాలని తాజాగా తీర్పు ఇచ్చినట్టు దేవాదాయ శాఖ అధికార వర్గాల సమాచారం. ప్రస్తుతం ఉన్న భాగ్యలక్ష్మీ ఆలయ నిర్వహణ బాధ్యతను మహంత్ మనోహర్ దాసు, మహంత్ రామ్‌చంద్రదాసు నుంచి దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోనుంది. 1960 దశకం నుంచి వీరు ఆలయ నిర్వహణ భాధ్యతలు చూస్తున్నారు. ఇప్పుడు నిర్వహణ బాధ్యతలను దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకువచ్చేందుకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ఆలయానికి తక్షణమే ఈఓను నియమించి ఆలయంలో ఎటువంటి అవకతవకలు లేకుండా , అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్ళాలని దేవాదాయ శాఖ కమిషనర్‌ను ట్రైబ్యునల్ ఆదేశించింది. ఈ ఆలయ ఆదాయాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న ఫిర్యాదులపై కోర్టు విచారణ అనంతరం ఈ ఆదేశాలు జారీ అయినట్టు ఆలయ వర్గాలు తెలిపాయి. అంతేకాదు ఇప్పటి వరకూ ఆలయ ఆదాయం, ఖర్చులు ఇతర వివరాలను సేకరించడంతో పాటు భక్తుల విరాళాలు, నిధుల దుర్వినియోగంపై విచారణ జరపడంతోపాటు, ఒకవేళ అవకతవకలు జరిగితే తగిన చర్యలు తీసుకోవాలని ట్రైబ్యునల్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

# తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు

**మొదటిపేజీ తరువాయి..**

తెలిపారు. ఉద్యోగ కల్పనలో నంబర్‌వన్‌గా నిలిచామని చెప్పారు. ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నానన్నారు.'తెలంగాణను 1ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని నేను చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ. 1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబయి, ఢిల్లీ, బెంగళరు, చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు.. కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్‌ను నంబర్ వన్‌గా చేశాక.. రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, స్కిల్స్, మ్యాను ఫ్యాక్చ రింగ్, అగ్రి ప్రాసెసింగ్ హబ్‌గా మారుస్తున్నాం. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్‌ను ఇటీవలే ప్రారంభించాం. ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాల్లో ఒకటైన బయో ఆసియా సదస్సును నిర్వహించాం. గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 2.2 లక్షల మందికిపైగా ఉద్యోగులతో 60 దేశాల్లో ఆపరేట్ చేస్తోంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్‌కు వచ్చినప్పటి నుంచి హెచ్‌సీఎల్ అంచలంచెలుగా పెద్ద స్థాయికి ఎదిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమం లో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు, సెక్రటరీ జయేశ్ రంజన్ పాల్గొన్నారు.



# తెలంగాణలో మిస్‌వరల్డ్ పోటీలు

**మొదటిపేజీ తరువాయి..**

ప్రపంచ దేశాలకు చాటేందుకు అరుదైన ఘట్టం కానుంది. ఈ ఏడాది అందాల పోటీలకు అనువైన ప్రదేశంగా తెలంగాణను ఎంచుకోవడం, అందులోనూ హైదరాబాద్ వంటి మహానగరం ఈ వేడుకలకు సిద్ధవవ్వడం ఈ ప్రభుత్వంలో జరిగే ఓ అద్వితీయం వేడుకగా చెప్పవచ్చు. ఈ ఏడాది మేనెలలో నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతోపాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఎ పర్పస్ అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలకబోతుంది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు ప్రారంభం కానున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే ఉంటుంది. ప్రస్తుత మిస్ వరల్డ్ తర్వాత అందాల సుందరి కిరీటాన్ని ఎవరు ధరిస్తారో గ్రాండ్ ఫినాలే రోజు తేలనుంది. గతంలో న్యూఢిల్లీ, ముంబైలో ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించారు. 71వ ఎడిషన్ ముంబైలోనే జరిగింది. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. ఐటీ, ఫార్మాసూటికల్, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో దూసుకెళ్తున్న తెలంగాణకు ఈ అవకాశం దక్కడం నిజంగా గర్వించదగ్గ విషయమే. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేసినట్లు సమాచారం. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానాలు పంపుతోంది. గొప్ప చేనేత వారసత్వం, అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు, అరుదైన వంటకాలు, విభిన్నమైన కళా వారతస్వమున్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ ఛైర్మెన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ తాజాగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేసారు. మిస్ ఇండియా పోటీలు అంటేనే సుందరీమణుల అలరిస్తారు. అందులోనూ మిస్ వరల్డ్ పోటీలు అంటే ఇంక మాటల్లో చెప్పక్కర్లేదు. ఎంత ఆహ్లాదంగా ఉంటుంతో, అంతే స్థాయిలో వివిధ దేశాల యువతుల మధ్య గట్టిపోటీ కూడా సర్వసాధారణం. ఈ పోటీల వేదికగా హైదరాబాద్ బ్రాండ్ వాల్యూని మరింత పెంచడంతోపాటు, ప్రపందేశాల ప్రతినిధులను ఆకట్టుకునేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది తెలంగాణ ప్రభుత్వం.

## రెండుమూడు నెలల్లో టన్నెల్ పనుల పునఃప్రారంభం

**మొదటిపేజీ తరువాయి..**

నేతలె పనులు వదిలిపెట్టి వెళ్లారని చెప్పారు. వాళ్లు సరైన పని చేసి ఉంటే తెలంగాణలో 30 టీఎంసీలు నీళ్లు వచ్చి మూడు నాలుగు లక్షల ఎకరాల నల్గొండ భూములు సాగులోకి వచ్చేవని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదాన్ని అందరికీ చూడటానికి అనుమతిస్తున్నామని చెప్పారు. వారి హయాంలో ఎన్ని ప్రమాదాలు జరిగినా ప్రతిపక్షంలో ఉన్న తమకు ఎలాంటి అనుమతులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. వాళ్ల హయాంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చుపెట్టి నామమాత్రపు పనులు చేశారని మండిపడ్డారు. వాళ్ల హయాంలో నీటిపారుదుల శాఖను నిర్వీర్యం చేసిన ఘనత కేసీఆర్, హరీష్ రావులకు దక్కుతుందని చెప్పారు. తాము ప్రజాస్వామ్యతంగా పారదర్శకంగా ముందుకు పోతున్నామని చెప్పారు. వాళ్ల శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం బ్లాస్ట్ జరిగి.. 9 మంది చనిపోతే ఒక్కరూ కూడా ఎందుకు పరామర్శకు రాలేదని ప్రశ్నించారు. ఆరోజు రేవంత్ రెడ్డి వస్తుంటే కారులో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని గుర్తుచేశారు. దేవాదులలో ఏడు మంది చనిపోతే.. ఆస్తిపంజరాలు ఐదేళ్ల తర్వాత దొరికాయని చెప్పారు. అప్పుడు హరీష్ రావు ఎప్పుడైనా ఆ విషయం గురించి మాట్లాడావా అని నిలదీశారు. ఎన్నో ప్రమాదాలు జరిగినప్పుడు వారి హయాంలో అడిగే నాథుడే లేరన్నారు. ఇక్కడికి వచ్చి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మీరు జగన్‌తో కుమ్మక్కై ప్రగతిభవన్‌లో విందులు, వినోదాలు చేసుకుంటుంటే జగన్ కృష్ణానదిని దోచుకువెళ్లారని విమర్శించారు.. పాలమూరు రంగారెడ్డిలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ. 27,500 కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరాకు కూడా నీరందించలేదని ధ్వజమెత్తారు. ఎస్ఎల్‌బీసీకి కరెంట్ కట్ చేస్తే డీ ఓటరింగ్ చేయలేక పనులు ఆగిపోయాయని చెప్పారు. అప్పుడు జగదీశ్ రెడ్డి మంత్రిగా ఉన్నాడు ఏమి చేశారని ప్రశ్నించారు. తనకు హెలికాప్టర్‌లో తిరగాలని తనకు ఏ మాత్రం లేదని..తాను గతంలో పైలట్‌ను అని గుర్తుచేశారు. భారతదేశంలో టన్నెల్ ప్రమాదాల్లో అత్యంత నిపుణులను కలిగిన 11 ఏజెన్సీలను తీసుకువచ్చి సమర్థవంతంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలు అబద్దాలు అని.. ఆ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.

## పనులపై అవగాహన లేక ఇతరులపై నిందలు

**మొదటిపేజీ తరువాయి..**

ఇప్పటిదాకా వారి ఆచూకీ కనిపెట్టలేకపోయారని, వారి బతికున్నారో మరణించారో కూడా ఎవరికీ తెలియదని అన్నారు. రేవంత్ రెడ్డి ఇతరులపై నిందలు వేయడం మానుకుని పనిపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రవర్తన, మాటతీరు ముఖ్యమంత్రి లాగే ఉండాలని, చవకబారు మంత్రి లా ఉండకూడదని అన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శుక్రవారం
28-2-2025




## శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో మొక్కలు నాటిన శ్రీశ్రీ శివానంద స్వామి

### శివపార్వతుల కళ్యాణం విజయవంతం చేసిన భక్తులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆలయ కమిటీ



దేవరకొండ నీలగిరి వార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 26న అంగరంగ వైభవంగా దేవాలయాల్లో శివపార్వతుల కళ్యాణం నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ అధ్యక్షులు వనం జగదీశ్వర్ తెలిపారు .నిత్యసుద్ధానంద స్వామి శిష్యులు శ్రీ శివానంద స్వామి రామదూత ఆశ్రమం ఆమనగల్లు వారిచే ప్రవచనాలను నిర్వహించడంతోపాటు ఉదయం నుండి రాత్రి వరకు లింగోద్భవం రుద్రాభిషేక పూజ శివ సహస్రనామ యజ్ఞం భగవద్గీత పారాయణం లతోపాటు అన్నదానం నిర్వహించి రాత్రి శివపార్వతుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు .దేవాలయ ప్రాంగణంలో శివానంద స్వామి చేతుల మీదుగా మామిడి ఉసిరి నాగమల్లేశ్వరి మొక్కలను నాటడం జరిగిందని ఆయన తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసిన భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వనం జగదీశ్వర్ సుజాత, ప్రధాన కార్యదర్శి మస్న మణిదీపు, కౌశాధికారి చేరిపెల్లి ఎల్లయ్య, జయలక్ష్మి మాకం చంద్రమౌళి, రావిరాల రాజరత్నం, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ప్రణయ ధన్ రాజ్ యాదవ్‌కి అభినందనల వెల్లువ



కూకట్ పల్లి ఫిబ్రవరి 27 నీలగిరి వార్త

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రణయ ధనరాజ్ యాదవ్ కార్పొరేటర్ గా దిగ్విజయంగా ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తిచేసుకుని కార్పొరేషన్ నీ అభివృద్ధి పథంలో నడిపించారని నిజాంపేట్ మున్సిపల్ పరిధిలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ఏడవ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు ప్రదీప్ గుప్తా అన్నారు. నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం రోజున కలిసి ప్రణయ ధనరాజ్ యాదవ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేటర్ గా ప్రణయ ధనరాజ్ యాదవ్ చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేశారనీ నిజాంపేట్ ప్రజలు ఈ విషయంలో ఎప్పుడు మర్చిపోరని పార్టీకి ప్రజలకు మధ్యలో వారధిలా ఉంటూ నిజాంపేట్ ను అభివృద్ధిలో ముందంజలో ఉంచారని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జేఎన్టీయూ విసి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బూర శ్రీనివాస్ గౌడ్



కూకట్ పల్లి ఫిబ్రవరి 27 నీలగిరి వార్త

నూతన జేఎన్టీయూ విసి కిషన్ రెడ్డిని గురువారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానం చేసిన తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కాలేజీల్లో నాణ్యమైన విద్యను అందించేలా నూతన విసి కిషన్ రెడ్డి కృషి చేయాలని ఆయన కోరారు. అడ్మిషన్ల నోటిఫికేషన్ ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా విసి ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల విసి ఆ సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కారు బీభత్సం.. పలువురికి గాయాలు ఆసుపత్రికి తరలింపు



కూకట్ పల్లి ఫిబ్రవరి 27 నీలగిరి వార్త

తాగిన మైకంలో కారు నడుపుతూ అతివేగంగా వచ్చి మెట్రో పిల్లర్ 756 ను ఢీకొట్టడమే కాకుండా ముందు వెళ్తున్న మరో కారు ను ఢీ కొట్టి పలు వాహనాలను ధ్వంసం చేసిన కారు డ్రైవర్ అతిగా మద్యం సేవించి కారులో ఐదుగురు స్నేహితులతో ప్రయాణిస్తూ కారుతో నానా బీభత్సం సృష్టించారు. కారులో ఉన్నవారు మొత్తం తాగినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనలో పలు వాహనాలు ధ్వంసం కాగా విధ్వంసం సృష్టించిన కారులో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు వారిని చికిత్స నిమిత్తం పటాన్ చెరువు లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కూకట్ పల్లి పోలీసులు తెలిపారు.

# జిల్లాలో ఓటర్లకు ప్రలోభాలు

### ఓటుకు రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు పంపిణీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

శాసనమండలి ఎన్నికల ప్రచారం ముగిసింది. ప్రచారాన్ని ముగించుకున్న నేతలు ప్రలోభాల పరువానికి తెర లేపారు. ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ఇద్దరు అభ్యర్థులు నడుమ తీవ్ర పోటీ నెలకొంది. ఇద్దరు అభ్యర్థులు నడుమ తీవ్ర ఉత్కంఠకు దారితీస్తున్నది. ఓటర్లకు డబ్బు మద్యం షురూ చేశారు. ఎన్నికలు గురువారం జరుగుతున్న నేపథ్యంలో బుధవారం ఉదయం నుండి ఓటర్ల ను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు వారి అనుచరులు ప్రలోభాల పర్వానికి దిగారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బుల పంపిణీ భారీగా కనిపిస్తున్నది ప్రతి ఓటర్ కు 2000 నుంచి రూ. 5000 వరకు




నగదు చొప్పున పంపిణీ చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఉపా ధ్యాయ సంఘ నేతలు సైతం ఉపాధ్యాయుల ఇండ్ల చుట్టూ తిరుగుతూ మద్యంతో పాటు డబ్బులు కూడా అందజేసినట్లు ఆరోపిస్తున్నారు. పట్టభద్రుల అభ్యర్థుల్లో బిజెపి నుంచి అంజిరెడ్డి కాంగ్రెస్ నుంచి నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న విషయం విధితమే.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా సర్వోత్తమ్ రెడ్డి బిజెపి అభ్యర్థిగా కొమురయ్య బి ఎస్.పి తరపున హరికృష్ణ మరో అభ్యర్థి బాలకృష్ణారెడ్డిల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. అభ్యర్థుల అనుచరులు చివరి ప్రయత్నం వరకు కృషి చేశారు. పట్టభద్రులు ఉపాధ్యాయులు మేధావి వర్గం కావడంతో డబ్బులకు మద్యం కు బానిసగా మారిపోటు వేస్తారా లేక మేధావి వర్గమైన వ్యక్తిని గుర్తించి ఓటు వేసి గెలిపిస్తారో వేచి చూడాల్సిందే. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు పోటా పోటీగా ప్రచారాలతో పాటు తమ అనుచరులతో ఓటర్ల ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు.

## కలెక్టర్ స్పందించకపోవడం బాధాకరం..

### ఏకపక్షంగా ఓట్లని తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి..



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

నిన్నటి రోజు జరిగిన టీచర్ ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రక్రియలో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కళాశాలలు పాఠశాలల్లో పని చేస్తున్న అధ్యాపకుల ఓట్లను తొలగించారని కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన స్పందన కరువైందని అన్నారు,పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం తప్పుడు ఫిర్యాదు చేస్తే స్పందించిన అధికారులు, తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని కోరితే మాత్రం స్పందించలేరని తెలంగాణ లెక్చరర్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలు ఆరోపించారు.ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన విద్యావంతులకు ఓటు వేసే అవకాశం లేకపోవడం బాధాకరమని కూడా మండలాల్లో ఉన్న తహసిల్దార్లు ఏ ప్రాతిపదికన ఓటర్లను తొలగించారో అడి గితే కూడా చెప్పే పరిస్థితి లేదన్నారు,అవగాహన లోపంతో అర్హులైనటువంటి వారి ఓట్లను తొలగించడం అప్రజాస్వామ్య మని, దీనికి కారకులైన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని అన్నారు. అన్ని ధ్రువీకరణ పత్రాలు అందజేసిన తర్వాతనే తుది జాబితాలోకి ఓట్లు రావడం జరిగిందని అన్నారు పోలింగ్ బూత్ లోకి వెళ్లి అడిగితే మీ యొక్క ఓట్లు డిలీట్ కావడం జరిగిందని అన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:




కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచి ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లు ఓటు వేసేందుకు క్యూలో నిలబడ్డారు. పట్టణంలోని బాలుర పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్, జిల్లా ఏఎస్పీ చైతన్య రెడ్డిలు పరిశీలించారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే ఎఎస్పి చైతన్య రెడ్డి జిల్లా కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తన ఓటు హక్కును పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వినియోగించుకున్నారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ విక్టర్, అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థల శ్రీనివాస్ రెడ్డి లు కూడా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పేరుకు తాపీ మేస్త్రి చిట్టీల పేరుతో కుచ్చుటోపి



కూకట్ పల్లి ఫిబ్రవరి 27 నీలగిరి వార్త

తాపీ మేస్త్రిగా పనిచేస్తూ ఎస్సార్ నగర్ అమీర్ పేట్ కృష్ణానగర్ కూకట్ పల్లి మూసాపేట్ ప్రాంతాలలో అందరిని నమ్మించి మంచి మనిషిగా నటిస్తూ చిట్టీల పేరుతో 80 కోట్ల రూపాయలు కాజేసి పరారైన పుల్లయ్య అనే వ్యక్తి అధిక వడ్డీ ఆశ చూపి పలువురు మధ్యతరగతి ప్రజలను నిండా ముంచిన పుల్లయ్య అదే తరహాలో నెల చిట్టిల పేరుతో లక్షల చిట్టి లకు పైగా నటిస్తూ నడిపిస్తూ తీరా దోచుకుని ఉడాయించిన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పుల్లయ్య పరార్ అయ్యారని తెలుసుకున్న బాధితులు గురువారం రోజు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లా గుత్తికి చెందిన పుల్లయ్య రెండు దశాబ్దాల క్రితం హైదరాబాద్ నగరానికి వలస వచ్చి ఎస్ ఆర్ నగర్ లో మొదట తాపీ మేస్త్రిగా పనిచేసేవాడు. అంచలంచెలుగా తన వృత్తిని పెంచుకుంటూ చిన్నచిన్న చిట్టీలు నడిపేవాడు ఈ క్రమంలో పేద మధ్యతరగతిని సంబంధించిన ప్రజలు తన వద్ద చిట్టీలు వేయడం ప్రారంభించారు. ఇదే అదనుగా భావించిన పుల్లయ్య అధిక వడ్డీ ఆశ చూపి పలువురుని మోసం చేసి 80 కోట్ల రూపాయలతో పరారు అయ్యాడు. తనకు సొంత కారు ఉన్న అది వదిలేసి ఇంట్లో వస్తువులను వదిలి క్యాబ్ బుక్ చేసుకుని ఫలయనం చిత్తగించాడు పుల్లయ్య చేసిన మోసాన్ని గ్రహించిన బాధితులు ఈ విషయమై ఎస్ఆర్ నగర్ అమీర్ పేట్ పోలీస్ స్టేషన్ల ముందు ఆందోళన చేపట్టారు. కేసు నమోదు చేసుకుని పుల్లయ్య కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గాజుల రాజేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం నాయకుడు, ఆల్ ఇండియా లియాఫీ సెంట్రల్ సెక్రిటఐట్ మెంబర్, పద్మశాలి సంఘం గౌరవ సలహాదారులు ,శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయ ఉపాధ్యక్షులు,ఘాజీ నగర్ బాల ఆంజనేయ స్వామి దేవాల ధర్మకర్త ,లయన్స్ క్లబ్ మాజీ రీజన్ చైర్మన్, సీనియర్ లయన్ మెంబర్ పద్మశాలి ముద్దుబిడ్డ గాజుల రాజేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి, శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం ట్రస్టు సభ్యుడు, తో పాటు తెలంగాణ చేనేత ఐక్యవేదిక కార్యదర్శి (ప్రింట్ మీడియా ఇంచార్జ్) ముసిని అంజన్‌లు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సం దర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ గాజుల రాజేష్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ తనదైన తరహాలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గాజుల రాజేష్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు .



## ప్రశాంతంగా కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

27 పోలింగ్ లొకేషన్లో 54 పోలింగ్ కేంద్రాలలో కొనసాగుతున్న ఉపాధ్యాయ మరియు విద్యావంతుల పోలింగ్.

ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. 312 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు. కామారెడ్డి పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ సింధు శర్మ.పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ (144 సెక్షన్) అమలులో ఉంది.ఎన్నికలు ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు పోలీసింగ్ కొనసాగుతుంది అని పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఎమ్మెల్సీ ఓటు హక్కును కుటుంబ సభ్యులతో వినియోగించుకున్న కామారెడ్డి మాజీ తాజా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి.


## ఎన్గల్ లింగంపేట గ్రామాల శివాలయాల్లో చల్మెడ ప్రత్యేక పూజలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

చందుర్తి మండలం ఎన్గల్ లింగంపేట గ్రామాల శివాలయాల్లో గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ నరసింహారావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని నాయకులతో కలిసి చల్మెడ దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. వారి వెంట మండల అధ్యక్షుడు ఎల్లయ్య తో పాటు సీనియర్ నాయకులు ప్యాక్స్ చైర్మన్ జలగం కిషన్ రావు నాయకులు చిలుక పెంటయ్య రమేష్ రావు ఏనుగుల శ్రీనివాస్ గ్రామశాఖ అధ్యక్షులు తిరుపతి ఎల్లయ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## శ్రీ సోమేశ్వర ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

27-02-2025 గురువారం రోజున శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల గ్రామంలోని శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయములో నిర్వహించిన మహాశివరాత్రి పూజలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా .అనంతరం సాయిబాబా ని దేవస్థానం కార్య నిర్వాహకులు శాలువాతో సత్కరించడం జరిగింది.ప్రతి సంవత్సరం మహా శివరాత్రి సందర్భంగా శ్రీ సాయిబాబా చేయించే అన్నదాన ఈ సంవత్సరం కూడా 1500 భక్తులకు అన్నదానం జరిపించడం జరిగింది. అందులో భాగంగా గుడికి వచ్చిన భక్తులకు వడ్డించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ,శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం ఈ ఓ కార్య నిర్వహణ అధికారి విజయ భారతి, ఆలయ అర్చకులు సంగమేష్ మరియు చెన్నం రాజు ,భిక్షపతి, యాదగిరి,నారాయణ, నరేష్ సింగ్,విజయందర్ రెడ్డి, గిరి,శివ కుమార్,బాలరాజు,శ్రీనివాస్ రెడ్డి, శివ కుమార్, సందీప్, రవి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే కోటలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ పదవులలో దివ్యాంగులకు కేటాయించాలి



శేరిలింగంపల్లి నీలగిరి వార్త :

తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానాలను దివ్యాంగులకు కేటాయించాలని తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి ని కోరుతున్నామన్నారు. రాష్ట్రం మొత్తంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ఒక్కటే ఉండడంవల్ల దివ్యాంగుల సమస్యలు పరిష్కారం జరగడం లేదని దివ్యాంగులకు నామినేటెడ్ పదవులలో చట్టసభలలో అవకాశం కల్పించాలని అన్నారు. చట్టసభలలో దివ్యాంగులు లేకపోవడం వల్ల దివ్యాంగుల సామాజిక వర్గానికి తీరని లోటుగా భావిస్తున్నాం కాబట్టి ఖాళీ అయినటువంటి ఎమ్మెల్సీ స్థానాలను అలాగే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో దివ్యాంగుల సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని యావత్ తెలంగాణ దివ్యాంగుల సామాజిక వర్గం తరఫున రాష్ట్ర ప్రభుత్వాని కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామకృష్ణ జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు ప్రవీణ్ కుమార్ రషీద్ ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## "మందపల్లి ఉమామహేశ్వరరావు అకాల మరణం"కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు"

**మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గన్న నరసింహారావు"**






మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఫిబ్రవరి 27

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన మందపల్లి ఉమామహేశ్వరరావు కొంతకాలంగా కోదాడ పట్టణంలోని లక్ష్మీపురం కాలనీలో నివాసం ఉంటూ జీవితం కొనసాగిస్తూఉన్నాడు,బుధవారం కోదాడపట్టణంలోని,లక్ష్మీపురం కాలనీలో మందపల్లి ఉమామహేశ్వరరావు,అనారోగ్య సమస్యలతో, మంగళవారం రాత్రివారుమృతి చెందారు, కలకోవ గ్రామానికి చెందిన,కాంగ్రెస్ పార్టీనాయకులు,పార్టీగ్రామశాఖ ఆధ్వర్యంలో బుధవారం, వారి పార్థివదేహానికి కాంగ్రెస్ పార్టీ జెండానుకప్పి నివాళులర్పించారు,ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు గన్నానరసింహారావు,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు పనస శంకర్, లుమాట్లాడుతూ,మందపల్లి ఉమామహేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉంటూ, కలకోవ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబంగామంచిగుర్తింపు ఉందంటూ, అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీనుండి గ్రామశాఖ అధ్యక్షుడిగా,మండలకాంగ్రెస్ పార్టీ నాయకులుగా, వివిధహోదాలలో వారుపార్టీకోసంపనిచేశారు, అంతేకాకుండా కోదాడ ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఎన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి,గెలుపు కలకోవగ్రామంలో ప్రతి గడప తిరిగి పద్మావతి గెలుపుకోసం ప్రచారంచేసివారువంతుగాగెలుపులోభాగస్వామ్యంఅయ్యారని వారన్నారు,మందపల్లి ఉమామహేశ్వరరావు,పార్టీకోసం పార్టీఅభివృద్ధికోసం,నిరంతరం శ్రమించారనివారులేనిలోటు కాంగ్రెస్ పార్టీకి తీరంలోని వారన్నారు,కొంతకాలంగా అనారోగ్యసమస్యలతోఉంటూ మంగళవారం రాత్రి కన్ను మూయడంతో విషాద వాతావరణంఅలుముకుంది.ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు వారినివాసంలో వివిధపార్టీలరాజకీయనాయకులు, ఆయనభౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీగ్రామశాఖఅధ్యక్షులు పనస శంకర్, మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు గన్నా నరసింహారావు, మాజీ సొసైటీ డైరెక్టర్ దొంగరి మోహన్ రావు,మండలకాంగ్రెస్ పార్టీనాయకులు దొంగరి అప్పారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దుల వీరయ్య, జూకూరివసంతరావు,తదితరు పాల్గొన్నారు.

# విజ్ఞాన శాస్త్రంలో అగ్ర స్థానంలో భారత్

**ప్రపంచానికి విజ్ఞానాన్ని నేర్పిన విశ్వ గురువు భరత్**

**ఓదెల చంద్రమౌళి సైన్స్ టీచర్**



కూకట్ పల్లి ఫిబ్రవరి 27 నీలగిరి వార్త

విజ్ఞానానికి పెట్టింది పేరు మన దేశం, ప్రపంచ దేశాలకు సైతం విజ్ఞానాన్ని అందించిన దేశం మన దేశం ,ప్రపంచంలో కనీసం బట్టలు కట్టుకొని స్థితిలోనే మనవాళ్లు అగ్గిపెట్టెలు పట్టేటువంటి చీరలు తయారు చేశారంటే మన విజ్ఞానం ఎంత గొప్పదో చెప్పనక్కర్లేదు.

"భారత ఖండం బుద్ధి నిలయం, శాస్త్ర విజ్ఞాన మందిరం|
యోగ గణిత జగత్ ప్రసిద్ధం, జగద్గురురయం ధ్రువం||"

భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కేవలం మన కోసం మాత్రమే కాదు, పండుగలు ఇది ప్రపంచం కోసం .....పర్యావరణం కోసం.... మన భూమి కోసం...

మనది ఒక్కటే మాట ఒక్కటే ధ్యేయం . .....

మన భూమి- మన బాధ్యత

1 . ప్రాచీన భారతీయ విజ్ఞానం అద్భుతం అమోఘం.
2. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు పర్యావరణ పరిరక్షణ కోసం.
3. ప్రపంచీకరణ తో. భూవినాశనం తప్పదా!
4. ప్రస్తుత భారత దేశ విజ్ఞానం ప్రపంచ దేశాలకు దీటుగా....
5. అందరి మాట ఒక్కటే మన భూమి మన భవిష్యత్తు

1. మన ప్రాచీన విజ్ఞానం . అద్వితీయం

భరతఖండం ఒక విజ్ఞాన భాండాగారం. భరతఖండం ప్రపంచానికి వైద్యాన్ని నేర్పిన గురువు, మన దగ్గర లభించే అటువంటి ఎన్నో రకాల వనమూలికలు మరియు యోగా ప్రపంచ వాసులకు ఒక అద్వితీయ వరంగా మారుతుంది. అంతేకాకుండా విజ్ఞాన శాస్త్రానికి మన భారతీయులు చేసినటువంటి సేవ అనన్య సామాన్యం. . ప్రాచీన భారతీయ విజ్ఞానం %-% అద్భుతం, అమోఘం

భారతీయ శాస్త్రవేత్తలు అనేక రంగాల్లో గొప్ప సేవలు అందించారు.

1. ఆర్యభట్ట గణిత శాస్త్రంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి, సున్నా (0) ని ప్రవేశపెట్టి గణితాన్ని మరింత అభివృద్ధి చేశాడు.
2. మహర్షి భరద్వాజ్ ఏరోనాటిక్స్ (విమాన యానం) పై విశేష పరిశోధనలు చేసి, గ్లైడర్లు, హెలికాప్టర్ల నిర్మాణంపై తన గ్రంథాలలో వివరించాడు.
3. వరాహమిహిరుడు
ఖగోళశాస్త్రంలో విశేష కృషి చేసి, గ్రహాల కదలికలను గణించడానికి మార్గదర్శనం చేశాడు.
4. భాస్కరాచార్య గణితంలో త్రికోణమితి, కాలిక్యులస్ లాంటి విభాగాల్లో కీలకమైన పరిశోధనలు చేశాడు. ఆయన "సిద్ధాంత శిరోమణి" అనే గ్రంథాన్ని రచించి, కాల చక్రం (%ఙఅఎవ జఎ౹శ్రీవ%) పై విశ్లేషణ చేశాడు.
5. సుశ్రుతుడు శస్త్రచికిత్సలో పితామహుడిగా నిలిచి, తన "సుశ్రుత సంహిత" ద్వారా ప్లాస్టిక్ సర్జరీ, కంటి శస్త్రచికిత్స, ఇతర శస్త్రచికిత్సా విధానాలను వివరించాడు.
6. చరకుడు ఆయుర్వేద వైద్యశాస్త్రంలో అగ్రగామిగా నిలిచి, "చరక సంహిత" అనే గ్రంథాన్ని రచించాడు.
6. పతంజలి యోగా ద్వారా మానసిక ఆరోగ్యాన్ని, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపర్చే మార్గాలను సూచించాడు.
7. ధన్వంతరి ఆయుర్వేద వైద్య విధానాలను వివరిస్తూ ఆయుర్వేదాన్ని వైద్య రంగంలో ప్రధానంగా మలిచాడు.
8. నాగార్జునుడు రసాయన శాస్త్రంలో విశేష పరిశోధనలు చేసి, తుప్పు పట్టని ఇనుము తయారీ ప్రక్రియను అభివృద్ధి చేశాడు.
9. కనాదుడు పరమాణు సిద్ధాంతాన్ని ప్రపంచానికి ముందుగానే తెలియజేశాడు.

ఇలా ఎందరో గొప్ప మహానుభావులు ఎన్నో విజ్ఞాన విషయాలను ప్రపంచానికి ఆనాడే పరిచయం చేశారు.

2. భారతీయ సంస్కృతి సంప్రదాయం పర్యావరణ పరిరక్షణ కేనా.

భారతదేశ ఆచార్య వ్యవహారాలు జీవనశైలి ప్రతిదీ పర్యావరణంతో మడిపడి ఉంది భారతదేశంలో జరిగే ప్రతి పండుగ వెనుక ఎంతో విజ్ఞానం దాగి ఉంది. పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా ఉంటుంది. ఈరోజు ప్రపంచం పర్యావరణం పర్యావరణం అని పదేపదే పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్నో చట్టాలను చేస్తుంది కానీ భారతదేశ ఆనాడే పురాతన కాలం నుండి పర్యావరణ పరిరక్షణ మన ధ్యేయంగా మన సంస్కృతిని నిర్మించింది. భారతీయ సంస్కృతి పర్యావరణాన్ని అంటే గాలిని చెట్టును పుట్టను రాయిని కూడా దేవుడిగా భావించి పూజిస్తుంది అదే భారతీయ సంస్కృతి యొక్క గొప్ప తనం భారతీయ సంస్కృతి మూఢ నమ్మకం కాదు ఒక విజ్ఞాన మైనటువంటి సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచ దేశాలు సైతం నేడు భారతీయ సంస్కృతిని గౌరవిస్తూ పాటించడానికి సిద్ధంగా ఉన్నాయి కారణంమనసంస్కృతిపర్యావరణహితంకోరే సంస్కృతి.

3. ప్రపంచీకరణ పేరుతో భూ వినాశనం

ఆధునిక మానవుడు తన స్వార్థం కోసం పర్యావరణాన్ని సైతం పాడు చేస్తున్నాడు తన సుఖం కోసం పర్యావరణాన్ని పణంగా పెడుతున్నాడు. ప్రతి దేశంలో నేడు ఆధునికత అనే పేరుతో కాలుష్యాన్ని పెంచి పోషిస్తున్నాడు. నేటి మానవుడు శిలాజ ఇంధనాలను విరివిగా ఉపయోగిస్తున్నారు దీని వల్ల కాలుష్యం విపరీతమైపోతుంది అదే విధంగా సహజ వనరులను పరిమితికి మించి వాడుతున్నాడు. గ్రీన్ హౌస్ గ్యాస్ ల వలన భూ వాతావరణం వేడెక్కి సహజంగానే మంచు ఖండాలు కరిగి సముద్ర మట్టం నిత్యం పెరుగుతూనే ఉంది ఇది ఇలానే కొనసాగితే అతి తొందర్లోనే భూమి కనుమరుగైపోయే ప్రమాదం ఉంది. దానికి తోడు నియంతలేని ఆహార పదార్థాల వినియోగము ఇలా ఒకటేమిటి ఆధునికత అనే పేరుతో ప్రతిదాన్ని కలుషితం చేస్తూనే ఉన్నాడు. దీనివల్ల పర్యావరణం పూర్తిగా పాడైపోతుంది. రేపు మా పో మనభూమి కూడా చనిపోవడానికి సిద్ధమవుతుంది. కాపాడుదాం మనభూమినిమనసంస్కృతిని ఆచరిద్దాం

4. ఆధునిక భారతీయ విజ్ఞానం ప్రపంచానికే ఆదర్శం

భారతదేశం ప్రపంచ దేశాలకు దీపిక నేడు విజ్ఞాన శాస్త్రంలో తన ప్రత్యేకతను చాటుకుంటుంది. అతి తక్కువ ఖర్చుతో చంద్రయానం చేపట్టింది అతి తక్కువ ఖర్చుతో ఉపగ్రహాల తయారు చేయడం అతి తక్కువ ఖర్చుతో ఉపగ్రహాలను ఖర్చులో ప్రవేశపెట్టడం మన భారతకే సాధ్యం. మన ఉపగ్రహాలని కాకుండా భారతదేశం ఎన్నో రకాల ఉపగ్రాలను వివిధ దేశాలకు సంబంధించిన వాటిని కక్షలో ప్రవేశపెడుతున్నాం.

ప్రపంచంలో అత్యంత తక్కువ ఖర్చుతో అంతరిక్ష పరిశోధనలో అగ్రగామిగా నిలుస్తోంది.

చంద్రయాన్-3 ద్వారా చంద్రుని దక్షిణ ధ్రువానికి మన దేశ ఉపగ్రహాన్ని దిగ్విజయంగా చేరవేసింది.

మంగళయాన్ ద్వారా అతి తక్కువ ఖర్చుతో మార్స్ మిషన్ విజయవంతం చేసిన తొలి దేశంగా నిలిచింది.

%ూూాం, +ూాం% లాంటి రాకెట్లతో భారతదేశం ఇతర దేశాల ఉపగ్రహాలను కూడా అంతరిక్షంలో ప్రవేశపెట్టే స్థాయికి ఎదిగింది.

%చీఙఙజ×జ% అనే స్వదేశీ జిపిఎస్ లు అభివృద్ధి చేసింది.

5. ఒక్కటి ద్వేయం ఒక్కటే మాట

మనభూమి మన బాధ్యత

మతాలు వేరైనా, కులాలు వేరైనా, దేశాలు వేరైనా, ప్రాంతాలు వేరైనా సంస్కృతులు వేరైనా ఆచార్య వ్యవహారాలు వేరైనా అందరిదీ ఒకే మాట కావాలి. అందరిదీ ఒకే ధ్యేయం కావాలి అదే మనభూమి మన భవిష్యత్తు ఇది మన బాధ్యత మనందరం కలిసి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం. పర్యావరణానికి హాని చేసే పనులను మానుకుందాం మనభూమిని రక్షిద్దాం ముందు తరాలకు అందిద్దాం. ఇది మన బాధ్యత అని ఓదెల చంద్రమౌళి అన్నారు.

## స్వామివారికి అన్న పూజ



మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి

మల్కాజ్గిరి నేరేడ్మెట్ శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వనాథ దేవాలయంలో శివరాత్రి మహోత్సవాలో భాగంగా గురువారం ఉదయం శివేశ్వరుడికి అన్న పూజ నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం ఓల్డ్ నేరెడ్మెట్ విధులలో స్వామి వారి పల్లకి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## నమస్తే శేరిలింగంపల్లి ఐదవ రోజు కార్యక్రమం

**- ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి జనసేన పోరాటం**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "నమస్తే శేరిలింగంపల్లి" కార్యక్రమం ఐదవ రోజుకు చేరుకుంది. చందానగర్ హుడా కాలనీలో స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ మాధవరెడ్డి మాట్లాడుతూ, కాలనీలో రోడ్డు, డ్రైనేజీ, దంపింగ్ యార్డు వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, వీటి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని జిహెచ్ ఎం సి అధికారులను స్థానిక ప్రజాప్రతినిధులను డిమాండ్ చేశారు.

రోడ్డు పరిస్థితిపై ఆయన మాట్లాడుతూ, రోడ్డు కుంగి పోవడం వల్ల స్కూల్ బస్సులు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని,ట్రాఫిక్ సమస్య పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే సంబంధిత అధికారులు దీనిపై స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని పేర్కొన్నారు.

దంపింగ్ యార్డు, డ్రైనేజీ సమస్యలపై,కాలనీవాసులు దుర్వాసనతో జీవించాల్సిన పరిస్థితి నెలకొనిందని, పలు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, వీటి పరిష్కారం కోసం జి హెచ్ఎంసి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనసేన పార్టీ ప్రజల సమస్యలపై పోరాడి,వాటికి పరిష్కారం సాధించే వరకు వెనుకడుగు వేయము అని అన్నారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉలిసి శ్రీనివాసరావు, చందానగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ అద్దాల ఏడుకొండలు, రామ రాహుల్, చౌడిచెట్టి శ్రీని వాసరావు, విష్ణువర్ధన్ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బెట్టింగ్ సరదా కాదు.. మీ కుటుంబానికి వ్యధ

**సరదాగా మొదలయ్యే బెట్టింగ్ ఖరీదు ఒక కుటుంబం..**

**యువత ఈజీ మనీ కోసం వెళ్లి జీవితాన్ని పోగొట్టుకోవద్దు..**

**సోషల్ మీడియాలో వచ్చే బెట్టింగ్ యాడ్స్ అన్ని మోసాలే..**

**వెయ్యి పెడితే లక్షలు అసలు రావు..**

**యువత బెట్టింగ్ ఊబిలో దిగి.. జీవితాన్ని బలి చేసుకోవద్దు..**

**మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల:ఆన్లైన్ బెట్టింగ్ ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపుతుంది. సులభంగా డబ్బులు సంపాదించొచ్చని ఆశతో యువత బెట్టింగులు ఆడుతున్నారని. గురువారం మునగాల పోలీస్ స్టేషన్ ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో అమూల్యమైన సందేశాన్ని యువతకు తెలియపరిచారు. అలాగే యువత ఆన్లైన్ బెట్టింగు లకు బానిసలుగా మారి అప్పుల పాలవుతున్నారని తెలిపారు. అప్పులను ఎలా తీర్చాలో అర్థం కాక చివరికి యువత ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని అన్నారు. యువత ఇబ్బందులు పడటమే కాకుండా కుటుంబం మొత్తాన్ని అప్పుల ఊబిలోకి నేడుతున్నారని అన్నారు. ఆన్లైన్ బెట్టింగులలో ఎక్కువగా విద్యార్థులు, యువకులు ఉంటున్నారని తెలిపారు. శ్రేయోభిలాషులు, పోలీసులు ఎంత హెచ్చరించినా బెట్టింగుకు బానిసైన వారు వినే పరిస్థితిలో ఉండటం లేదు. అప్పుల ఊబిలో కూరుకు పోయి కుటుంబాలను రోడ్డు మీదకు తెస్తున్నారు. చివరకు ఆస్తులు అమ్మిన సరిపోని అప్పులు చేస్తున్నారని చివరకు కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు పెరిగిపోయాయి అన్నారు. నేటి యువత టెక్నాలజీ అరచేతిలోకి వచ్చేసింది అని. చదువును పక్కన పెట్టి మరి స్మార్ట్ ఫోన్ లోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్స్ ఊరించే ప్రకటనలకు ఆకర్షితులవుతున్నా రని. ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ యాప్ లపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు అవగాహన కల్పిస్తున్నాం. యువత ఆన్లైన్ గేమ్స్ కు బానిస కావడం వారి భవిష్యత్తుకు ప్రమాదకరం. పిల్లలపై తల్లిదండ్రులు ఓ కన్నేసి ఉంచాలని ఎప్పటికప్పుడు వారిపై పర్యావేక్షించాలని తెలిపారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్..

**పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో ఎల్ సూర్యనారాయణ**






మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం మునగాల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల లో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రం వద్దపోలీసుల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు ముగిసే సమయానికి పురుషులు 40 మంది మహిళలు 16 మంది మొత్తం 56 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని 86.15 శాతం పోలింగ్ జరిగిందని తెలియపరిచారు.పర్యవేక్షణలో పోలింగ్ ఆఫీసర్ స్వర్ణ, తహసిల్దార్ ఆంజనేయులు, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో 96% పోలింగ్

**జిల్లాలో 2530 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు**

**పోలింగ్ సరళని పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



నీలగిరి వార్త, సూర్యాపేట:-
సూర్యాపేట ఆనంద విద్య నిలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఎవిఎమ్ స్కూల్ పోలింగ్ కేంద్రంలో 991 ఓట్లకు గాను 935 ఓట్లు పోలయ్యాయి. దానిలో పురుషులు 548, స్త్రీలు 387 ఓట్లు వేసారని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2664 మంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు 23 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్ జరిగిందని ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు 2530 మంది ఓటు హక్కు వినియోగించు కున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవరావు, డిఎస్పి రవి, తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



హనుమకొండ నీలగిరి వార్త.
హనుమకొండ వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గానికి సంబంధించి జరిగిన ఎన్నికలకు హనుమకొండ జిల్లాలో గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.
జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు 15 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ సాగింది.
హనుమకొండలోని యూనివర్సిటీ లా కాలేజీ , కాకతీయ డిగ్రీ కళాశాలలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించి పోలింగ్ సరళిని గురించి పోలింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.



పోలింగ్ కేంద్రాలలో సాగుతున్న పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలించారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలో 5215 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా ఇందులో 4780 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీనికి సంబంధించి 91.66 ఓటింగ్ శాతం నమోదయింది.
అదేవిధంగా మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలోని నాలుగు మండలాలైన భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, వేలేరు మండలాల్లో 166 ఓట్లు ఉండగా 103 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ మండలాల్లో 62.05 శాతం ఓటింగ్ నమోదయింది. మెదక్, నిజామాబాద్,, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలోని నాలుగు మండలాలైన భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, వేలేరు మండలాల్లో 4585 మంది ఓటర్లు ఉండగా 1780 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 38.82 ఓటింగ్ శాతం నమోదయింది.

# పుస్తకాలు విజ్ఞాన బాండాగారాలు

**నవచేతన విజ్ఞాన సమితి పుస్తక శాలను ప్రారంభించిన పల్లా**



దేవరకొండ నీలగిరి వార్త
నిజ జీవితంలో మానవాళికి పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలని పుస్తకాలు చదవడంతో మనిషి విజ్ఞానం తోపాటు, విధేయత, సమాజం పట్ల గౌరవం,సమాచారం వస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వల్ల నరసింహారెడ్డి అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలో నవచేతన బుక్ హౌస్ సంచార విక్రయశాల బస్ ను ఆయన ప్రారంభించారు. నవ చేతన బుక్ హౌస్ లో ప్రతి సమాచారానికి సభందించిన పుస్తకాలు, సాహిత్యం, కళలు, రాజకీయం, నవలలు, చరిత్రకు సంభందించిన పుస్తకాలు,జాతీయ నాయకుల ప్రస్థానం, తెలంగాణ ఉద్యమం,కమ్యూనిస్ట్ పార్టీ నేపథ్యం,వివిధ పార్టీలకు సంభందించిన సమాచారం, ఇలాంటి ఎన్నో పుస్తకాల సమ్మేళనం నవచేతన బుక్ హౌస్ అని, దేవరకొండ పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్,సీపీఐ దేవరకొండ, చందం పేట మండల కార్యదర్శులు దేప సుదర్శన్ రెడ్డి,కురాకుల వెంకటయ్య, రైతు సంఘం దేవరకొండ మండల కార్యదర్శి పల్లా రంగా రెడ్డి,చంద్రమౌళి, రైతు సంఘం నాయకులు మాధవరెడ్డి,కిష్టయ్య,ప్రజాపక్షం పాత్రికేయులు దర్శనం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణంలో పాల్గొన్న ఉప్పల



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
నాగోల్ బండ్ల గూడలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చింతల ఆగ మలయ్య యాదవ్ చింతల కిరణ్ కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

**పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం నిర్వహించగా వరంగల్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి.ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయ ఓటర్లు గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు. జిల్లాలో మొత్తం 2352 మంది ఓటర్లు ఉండగా 94.13 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.
గురువారం ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం బుధవారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ప్రత్యేక బస్సుల ద్వారా జిల్లాలోని 13 మండలాలలోని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నిక సాయంకాలం నాలుగు గంటలు సమయంలో ముగిసింది. ఎన్నికలు జరుగుతున్న పరిస్థితులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని 13 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని వీక్షించడం తో పాటు సెంట్రల్ డిసిపి షేక్ సలిమాతో కలసి వరంగల్ పట్టణంలోని ఇస్లానియా కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ పక్రియ ముగిసిన అనంతరం





బ్యాలెట్ బాక్సులను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించాలని అధికారులను ఆదేశించగా, జిల్లాలోని 13 మండలాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా బ్యాలెట్ పత్రాలను భారీ బందోబస్తు మధ్య నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించారు. జిల్లాలోని 13 మండలాలో 2352 ఓట్లకు గాను 2214 ఓట్లు94.13 శాతంతో నమోదయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.

# వైభవంగా స్వామివారి కళ్యాణం



నీలగిరి వార్త గరిడేపల్లి:
మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయము నందు మహాశివరాత్రి మహోత్సవం సందర్భముగా బుధవారం రాత్రి స్వామి కళ్యాణోత్సవం కనుల పండువగా సాగింది తదనంతరం అర్ధరాత్రి లింగోద్భవ సమయానికి 11కేజీల అన్నంతో స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది గురువారం స్వామివారి కళ్యాణ మూర్తులు గ్రామంలో నంది వాహనం పై ఊరేగింపు నిర్వహించడం జరిగింది ఈ ఊరేగింపు లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షులు జుట్టుకొండచంద్రయ్య మరియు దేవాలయ కమిటీ సభ్యులుగ్రామంలోనిమహిళాభక్తులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రసాద తయారీ విభాగ సిబ్బందిని అభినందించిన ఈవో వినోద్ రెడ్డి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
మహాశివరాత్రి జాతర సందర్భంగా విచ్చేసిన భక్తులకు ప్రసాదం అందించే విషయంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకున్నట్టి ఆలయ ప్రసాద తయారీ విభాగ సిబ్బందిని ఆలయ కార్యనిర్వహణాధికారి అభినందించారు వారి వెంట ఏఈఓ శ్రావణ్ కుమార్ పర్యవేక్షకులు సంజీవరావు విజయ్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ బోర్డుసు మహేష్ యాదవ్ జూనియర్ అసిస్టెంట్ శివ ఆలయ సిబ్బంది ఉన్నారు.

# ఎంపీ వద్దిరాజు తిరుపతిలో శ్రీవెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 27
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి కలియుగ ఇష్ట దైవం తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఎంపీ రవిచంద్ర -విజయలక్ష్మీ పుణ్య దంపతులు గురువారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకుని గోత్ర నామాలు, భక్తిప్రపత్తులతో ప్రత్యేక పూజలు చేశారు, కొబ్బరికాయలు కొట్టారు.వేద పండితులు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.అలాగే,వారు పద్మావతి, అలివేలు మంగతాయారు అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

**తెలంగాణ సుభిక్షంగా వర్థిల్లాలి: ఎంపీ రవిచంద్ర**

తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో, ప్రజలు సుఖ సంతోషాలతో, సుభిక్షంగా వర్థిల్లాలి అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శ్రీవెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు. తెలంగాణ తొలి ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు, జన హృదయ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు జీవించాలని, తిరిగి అధికారంలోకి రావాలని ఎంపీ వద్దిరాజు శ్రీవెంకటేశ్వర స్వామి తో పాటు పద్మావతి, అలివేలు మంగతాయారు అమ్మ వార్లను వేడుకున్నారు.



# ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా గురువారం సందర్శించారు. గురువారం ఉదయం హసన్ పర్తి, ఎల్కతుర్తి మండల కేంద్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలతో పాటు హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని వరంగల్ సిపి సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించడంతో పాటు పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతుల ఏర్పాట్ల పై సీపీ ఏసీపీలు, ఇన్స్ స్పెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

# వైభవంగా అన్న పూజ, అన్న ప్రసాద వితరణ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం శివ పంచాయతన క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాల లో భాగంగా గురువారం స్వామివారికి ఉదయం 10:30 గంటలకు అన్న పూజా కార్యక్రమం అర్చన నిర్వహించి దేవాలయ ప్రాంగణంలో ప్రసాద వితరణ చేయడం జరిగింది కార్యక్రమంలో ఆలయ సిబ్బంది నవీన్ ప్రశాంతలు అదేవిధంగా కృష్ణమూర్తి నేటి అన్న పూజా కార్యక్రమంతో మహాశివరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా ముగిసాయని తెలియజేశారు.
కార్యక్రమంలో స్థానికులు శ్రీరాముల సురేష్ ,దుబియాల కృష్ణ ,గుండు కేదారి ,సనత్ కుమార్, సారయ్య, మరియు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహాశివరాత్రిఉత్సవాలు ఘనంగా ముగించుకోవడం జరిగిందని ఆలయ పూజారి కక్కిరేణి కృష్ణమూర్తి తెలిపారు.

# డాక్టర్ పై హత్యాయత్నం కేసులో నిందితుల అరెస్టు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియుడుతో కలిసి భర్తను చంపాలని పథకం వేసిన భార్య వారికి సహకరించిన ప్రియుడి స్నేహితుడు రాజ్ కుమార్, %ూ=% హెడ్ కానిస్టేబుల్. కేసులు చేదించినా మిల్స్ కాలనీ పోలీసులు.తేదీ 20. 02. 2025,%న% రోజున డాక్టర్ సుమంత్ రెడ్డి తన క్లినిక్ కాజీపేటలో డ్యూటీ ముగించుకొని తన ఇంటికి వెళ్తున్న క్రమంలో బట్టుపల్లి శివారులో %ూ=% స్కూల్ దాటిన తరువాత గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి చంపడానికి ప్రయత్నించినారని తన తండ్రి ఫిర్యాదు మేరకు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో హత్యయత్నం కేసు నమోదు చేసి, సీరియస్ గా తీసుకోని అన్ని కోణాలలో దర్యాప్తు ముమ్మరం చేసి ఇట్టి కేసులోని నిందితులను పోలీసు వారు గురువారం అరెస్ట్ చేయడం జరిగినది.కేసు యొక్క వివరాలు డాక్టర్ సుమంత్ రెడ్డి %=/శీ% హంటర్ రోడ్, వరంగల్ మరియు ఫ్లోరా మరియా %=/శీ% షిరిడి సాయి నగర్, వరంగల్ అను ఆమెతో 2016 సంవత్సరంలో ప్రేమ వివాహం జరిగినది. తర్వాత 2018 సంవత్సరంలో సంగారెడ్డి లో సుమంత్ రెడ్డి బంధువుల విద్యాసంస్థలు ఉండగా వాటిని చూసుకోవడం కోసం అతని భార్య ఫ్లోరా మరియా డాక్టర్ సుమంత్ రెడ్డి సంగారెడ్డికి షిఫ్ట్ అయినారు, అక్కడ డాక్టర్ సుమంత్ రెడ్డి , సంగారెడ్డి %ూఎజ% లో కాంట్రాక్టు పద్ధతిన మెడికల్ ఆఫీసర్ గా పనిచేస్తుండగా, తన భార్య ఫ్లోరా మరియా సోషల్ వెల్ఫేర్ ఎస్సీ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నదనీ పనిచేస్తుండేది. బరువు తగ్గడానికి ఆమె సంగారెడ్డి లోని సిద్దు జిమ్ సెంటర్ కి వెళ్తుండేది అట్టి జిమ్ సెంటర్లో కోచ్ పని చేస్తున్న, ఏర్రోల్ల శామ్యూల్ %ూ/శీ% అనిల్ కుమార్, %=/శీ% ఆదర్శ కాలనీ, కొండాపూర్, సంగారెడ్డి అనే అతను పరిచయమై వారిద్దరి మధ్య అక్రమ సంబంధనకు దారి తీసింది. ఈ విషయం డాక్టర్ సుమంత్ రెడ్డికి తెలవగా భార్యా భర్తలకు గొడవలు జరిగినవి. ఇట్టి గొడవల వలన డాక్టర్ సుమంత్ రెడ్డి అక్కడి నుండి తన ఫ్యామిలీని వరంగల్ కి షిఫ్ట్ చేసినారు. తరువాత 2019 సంవత్సరంలో సదరు ఫ్లోరా మరియా ప్రభుత్వ లెక్చరర్ ఉద్యోగం పొంది జనగాం జిల్లా లోని పెంబర్తి సోషల్ వెల్ఫేర్ కాలేజీలో లెక్చరర్ ఉద్యోగం చేసుకుంటూ అక్కడ వుండేవారు. తర్వాత అట్టి కాలేజ్ వరంగల్ లోని రంగశాయిపేట్ మారడం తో డాక్టర్ సుమంత్ రెడ్డి వరంగల్ లోని వాసవి కాలనీలో ఉంటూ కాజీపేటలో ప్రైవేట్ హాస్పిటల్ నడుపుకుంటూ ఉదయం వెళ్లి రాత్రి తన ఇంటికి వస్తుండేవాడు. సదరు ఫ్లోరా మరియా మాత్రం సంగారెడ్డిలో పరిచయమై వివాహేతర సంబంధం పెట్టుకున్న శామ్యూల్ తో తరచుగా ఫోన్లు మాట్లాడడం వీడియో కాల్స్ మాట్లాడడం డాక్టర్ సుమంత్ రెడ్డి లేని సమయంలో సదరు శామ్యూల్ నీ ఇంటికి పిలిపించుకొని అతనితో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తూ ఉండగా అది తెలుసుకున్న డాక్టర్ సుమంత్ రెడ్డి ఆమెను మందలించేవారు అట్టి విషయం లో వారిద్దరికి తరుచుగా గొడవలు జరుగుతుండేవి. దానితో సదరు ఫ్లోరా మరియా శామ్యూల్ లు డాక్టర్ సుమంత్ రెడ్డిని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్నారు. తరువాత శామ్యూల్ ఇట్టి విషయాన్ని తన స్నేహితుడైన రాజ్ కుమార్ అనే %ూ=% హెడ్ కానిస్టేబుల్ కి ఇట్టి విషయం చెప్పి నీవు డాక్టర్ సుమంత్ రెడ్డి హత్య కి సహకరిస్తే నీకు సంగారెడ్డిలో ఇంటిని నిర్మించి ఇస్తానని చెప్పగా దానికి సదరు %ూ=% హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ ఒప్పుకొన్నాడు. తరువాత అందాదా 15 రోజుల క్రితం ఒక్క లక్ష రూపాయలు ఫ్లోరా మరియా, శామ్యూల్ కి ట్రాన్స్ఫర్ చెయ్యగా అందులో నుండి ఖర్చులకు 50 వేల రూపాయలు శామ్యూల్ తీసుకోని, మిగిలిన 50 వేల రూపాయలు శామ్యూల్, %ూ=% హెడ్ కానిస్టేబుల్, రాజ్ కుమార్ కి ఇచ్చినాడు. తేదీ 20.02.2025 రోజున మధ్యాహ్నం సంగారెడ్డిలో ఒక సుత్తిని కొనుగోలు చేసి రాజకుమార్ యొక్క రాయల్ ఎన్ ఫీల్డ్ మోటార్ సైకిల్ పై బయలుదేరి కాజీపేటకు వచ్చి ముందుగా వారు అనుకున్న ప్రకారం డాక్టర్ సుమంత్ రెడ్డిని సీసీ కెమెరాలు జనసంచారం లేని చీకటి ప్రదేశాన్ని ఎంచుకొని, రెక్కీ చేసుకుని వాళ్లు అనుకున్న పథకం ప్రకారం డాక్టర్ సుమంత్ రెడ్డి రాత్రి తన క్లినిక్ ముగించుకొని కారులో బట్టుపల్లి రోడ్డు నుండి రంగాశాయపేట వెళ్తున్న క్రమంలో తన వెనుక ఫాలో అయ్యి బట్టుపల్లి శివారులో %ూ=% స్కూల్ దాటిన తరువాత ఉన్న



చిన్న బ్రిడ్జి వద్ద డాక్టర్ తన కారు వేగాన్ని తగ్గించగా అట్టి చీకటి ప్రదేశంలో అదే అదునుగా భావించిన శామ్యూల్ తన తో తెచుకున్న సుత్తితో కారు వెనుక ఇండికేటర్ ను కొట్టగా అట్టి శబ్దానికి డాక్టర్ సుమంత్ రెడ్డి తన కారును పక్కకు ఆపి ఇండికేటర్ వద్దకు వచ్చి చూస్తుండగా శామ్యూల్ రాజకుమార్ లు సదరు డాక్టర్ సుమంత్ రెడ్డిని విచక్షణారహితంగా కొట్టి, గాయపర్చి, అతడు చనిపోయాడు అని భావించి అక్కడి నుండి వారు పారిపోయినారు. తరువాత ఇట్టి కేసును వరంగల్ %ూజ్రూ%, నంది రామ్ ఆధ్వర్యంలో మిల్స్ కాలనీ సిఐ వెంకట్రత్నం, %ఖంఎ టశీతీఎవ% సీఐ రంజిత్ కుమార్, మిల్స్ కాలనీ ఎస్సై సురేష్, కానిస్టేబుల్ లు బావ్ సింగ్, చంద్రశేఖర్, వెంకన్న, రాజు జెలెందర్, %ఖంఎ టశీతీఎవ% కానిస్టేబుల్ ఎండి గౌస్ మరియు టెక్నికల్ గా సహకరించిన %ూఆూ%, సల్మాన్ మరియు ఐటీ కోర్ టీం కానిస్టేబుల్ నగేష్ గార్లు నిందితుల కోసం ప్రత్యక బృందాలుగా ఏర్పడి ఇట్టి కేసులోని నిందితులైన %ూ%1. ఏర్రోల్ల శామ్యూల్ %ూ/శీ% అనిల్ కుమార్, %=/శీ% ఆదర్శ కాలనీ, కొండాపూర్, సంగారెడ్డి, %ూ%2. గాదే ఫ్లోరా మరియా %=/శీ% షిరిడి సాయి నగర్, వరంగల్ మంచుకురి రాజ్ కుమార్ (%ూ=% హెడ్ కానిస్టేబుల్) %ూ/శీ% బిచయ్య, %=/శీ% రైతు బజార్ ఎదురుగా, సంగారెడ్డి లను వార్లని పట్టుకొని గురువారం రిమాండ్ కు తరలించడం జరుగుతున్నది. ఇట్టి కేసులో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభకనభరిచిన పోలీస్ అధికారులను వరంగల్ %ూజ్రూ%, నందిరామ్ సిబ్బందిని అభినందించారు.

# తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 7 8 9 న జయప్రదం చేయండి

**తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు బచ్చలి వేంకటేశ్వర్లు**



నీలగిరి వార్త ప్రతినిధి

ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా కమిటీ సమావేశం కారేపల్లిలో లో గల తుడుందెబ్బ ఆఫీసులో జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో గల భూ సమస్యలు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులపై చర్చించినారు, అనంతరం జిల్లా అధ్యక్షులు బచ్చలి వేంకటేశ్వర్లు గారు పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్ 7,8,9 న తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలు కోమరం భీం పోరాట గడ్డ జోడెన్ ఘాట్ లో జరగనున్నట్లు తెలిపారు.ఈ సభకు జిల్లా నుండి ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. తుడుందెబ్బ సంఘాన్ని బలోపేతం చేయడానికి జిల్లా మండల నాయకులు కృషిచేయాలని,1/70, పేసా చట్టం, 5%ష్త్ర% షెడ్యూల్ లో 100 శాతం రిజర్వేషన్లు,%+ూ అశీ% -3,అటవీ హక్కులు చట్టాలను అమలు దిశగా భూ సమస్యలు హక్కులు పరిష్కారం కోసం ఉద్యమించాలని , త్వరలో జిల్లాలో అన్ని మండల కమిటీలు పూర్తి చేయాలని జిల్లా కమిటీ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్తీ రాంప్రసాద్ గారు,జిల్లా ప్రచార కార్యదర్శి దోమల రవి,మండల కార్యదర్శి ఈసం భాస్కర్,మండల నాయకులు కల్తీ పాండు, గలిగ రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**జిల్లాలోని 23 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్న 2022 మంది టీచర్లు**



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో భాగంగా ఈ రోజు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పరిశీలించారు.సింగరేణి కాలరీస్ బాలికల ఉన్నత పాఠశాల మరియు పాల్వంచ బొల్లోరుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ విధులలో ఉన్న అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేయడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా ఉన్న 23 పోలింగ్ కేంద్రాలలో 2022 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్దపటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

# ఫిబ్రవరి నెలలోనే తాగు నీటికి అవస్థలు..

**మణుగూరు మున్సిపాలిటీలో మోగిన సమ్మె సైరన్...**



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ ఎక్కడ..? త్రాగునీటి సమస్య పరిష్కారం ఎన్నడు.? ప్రజలకు మంచినీరు అందించాల్సిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏమైంది.? ప్రజలను గాలికి వదిలేసిన అధికారులు?మున్సిపాలిటీలో మంచినీటి సరఫరా కార్మికులకు గత 6 నెలల నుంచి వేతనాలు లేక ఇబ్బంది పడుతున్నామని నిరసనగా దిగిన మంచినీటి సరఫరా కార్మికలు..? మిషన్ భగీరథ నుంచి, వారం రోజుల నుంచి తమకు గుక్కెడు మంచి నీళ్ళు అందించడం లేదని వాపోతున్న మణుగూరు ప్రాంత ప్రజలు..?

# పులి సర్వోత్తమ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో జరుగుతున్న ఉపాధ్యాయ ఎంల్సీ ఎన్నికల సందర్భంగా పులి సర్వోత్తమ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది.

# ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఉదయం 10.00 గంటల వరకు 20.35 శాతం పోలింగ్**
**మధ్యాహ్నం 12.00 గంటల వరకు 54.34 శాతం**
**మధ్యాహ్నం 2.00 గంటల వరకు 79.53 శాతం**
**సాయంత్రం 4.00 గంటల వరకు 93.05 శాతం**
**రిక్కాబజార్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి -27:

జిల్లాలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించినట్లు, సాయంత్రం 4.00 గంటల వరకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రిక్కా బజార్ హైస్కూల్ లో ఉన్న టీచర్స్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ శాసన మండలిలో టీచర్స్ స్థానాల ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో ఏర్పాటు చేసిన 24 పోలింగ్ కేంద్రాలలో టీచర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్ ట్లు తెలిపారు.జిల్లాలో 4089 మంది టీచర్ ఓటర్స్ ఉన్నారని, ఉదయం 8.00 గంటల నుంచి ఉదయం 10.00 గంటల వరకు 20.35 శాతం, మధ్యాహ్నం 12.00 గంటల వరకు 54.34 శాతం, మధ్యాహ్నం 2.00 గంటల వరకు 79.53 శాతం, సాయంత్రం 4.00 గంటలకు 93.05 శాతం పోలింగ్ నమోదు అయిందని తెలిపారు.

సాయంత్రం 4.00 గంటల వరకు టీచర్స్ ఎన్నికలలో 3805 మంది ఓటు వేయగా, అందులో 2218 మంది పురుష ఓటర్లు, 1587మంది మహిళా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత నల్గొండలో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కోసం అవసరమైన బందోబస్తు, ఏర్పాట్లు పోలీసులు కట్టుదిట్టంగా చేశారని, పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ అన్నారు.

# నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో ప్రజలకు అండగా ఉంటాం**
**కుక్కల బెడద సమస్య పరిష్కారానికి పటిష్ట చర్యలు**
**ఏన్కూరు మండలం రేపల్లెవాడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లపై లబ్ధిదారులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి -27:

నిధులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ లబ్ధిదారులు నాణ్యతతో కూడిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్ ఏన్కూరు మండలం, రేపల్లెవాడ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రణాళిక వివరాలను కలెక్టర్ లబ్ధిదారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. గ్రామంలో రైతులు ఎటువంటి పంటలు పండించుకుంటు న్నారు, దిగుబడి ఎంత వస్తుంది, గ్రామాల్లో ఇతర సమస్యల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు ఎలా కట్టుకోవాలి అనే స్వేచ్ఛ పూర్తిగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిందని అన్నారు. సొంత ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని పూర్తి స్థాయిలో సమర్థతతో వినియోగిస్తూ నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణం చేయాలని అన్నారు.

ఇంటి నిర్మాణం ప్రణాళిక, ఎంత ఇసుక అవసరం, ఎంత సిమెంట్, ఇటుక కావాలి మొదలగు అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే మేస్త్రీలు తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని, నాణ్యతతో కూడిన పరికరాలు తక్కువ ధరకు కొనుగోలు చేసేలా చొరవ చూపాలని కలెక్టర్ కోరారు. ఏన్కూరు మండల హెడ్ క్వార్టర్ తహసిల్దార్ కార్యాలయంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం జరుగుతుందని, అక్కడ చూసి అవసరమైన వారు నేర్చుకోవాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును దుర్వినియోగం చేసుకోకుండా నాణ్యతతో ఇండ్లు నిర్మించుకునేందుకు ఈ అవగాహన కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. మనం కట్టుకునే ఇంటిలో చార్జింగ్ పాయింట్స్ ఎక్కడ పెడుతున్నాం, మిక్సీ పెట్టుకోవడానికి కేబుల్ ఎక్కడ ఉంటుంది వంటి ప్రతి అంశాన్ని కూడా ప్లాన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి చిన్న అంశంలో మనం శ్రద్ధ వహించి ఇంటి నిర్మాణం చేస్తే ఆశించిన బడ్జెట్లో మంచి ఇల్లు మనకు సిద్ధమవుతుందని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రతి మండల కేంద్రానికి తీసుకుని వచ్చే బాధ్యత జిల్లా యంత్రాంగం తీసుకుంటుందని, మండల కేంద్రం నుంచి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణానికి తక్కువ ధరతో ఇసుక తరలించేలా చూడాలని అన్నారు. మండల కేంద్రంలో పెట్టే ఇసుక డంప్ దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సంపూర్ణ అవగాహన ఉండాలని కలెక్టర్ తెలిపారు. భూమి పూజ నుంచి గృహప్రవేశం వరకు ఇంటి నిర్మాణంలో ప్రతి అడుగులో లబ్ధిదారులకు తోడ్పాటు అందిస్తామని అన్నారు. సిమెంట్ కూడా ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు.రేపల్లె వాడ గ్రామంలో కుక్కల సమస్య గురించి తెలుసుకున్న కలెక్టర్ వీధి కుక్కలను పట్టుకొని ఖమ్మంలో ఉన్న ఆనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ లో వాటికి ఆపరేషన్ చేయించాలని ఎంపీడీఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, ఏన్కూరు మండల తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపిడివో రమేష్, రేపల్లెవాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి: జిల్లా కలెక్టర్

**పరీక్షలలో మెరుగైన ఫలితాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి**
**ఏన్కూరు మండలం తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి -27:

విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, లక్ష్య సాధన దిశగా పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్ ఏన్కూరు మండలం తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను తనిఖీ చేశారు. రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మెంటరీ, హాల్, కిచెన్, భోజనశాల, ప్రహారీ గోడ, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. రాబోయే ఇంటర్, 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులు ఎలా సన్నద్ధమవుతున్నారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి గదిలోకి వెళ్ళి, విద్యార్థులను పరీక్షల సన్నద్ధత పై చైతన్యపరిచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో మాట్లాడుతూ మన జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను పెట్టుకోవాలని, భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలని అన్నారు.

రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. మనం వీక్ గా ఉన్న సబ్జెక్టుపై శ్రద్ధ పెట్టాలని, గతంలో జరిగిన పరీక్షల ప్రశ్నా పత్రాలను పరిశీలించి రెగ్యులర్గా వచ్చే ప్రశ్నలకు సంపూర్ణంగా సిద్ధం కావాలని అన్నారు. రాబోయే నెల రోజుల పాటు విద్యార్థులు సెల్ ఫోన్, టీవీ లకు దూరంగా ఉండాలని, పూర్తి సమయం పరీక్షలకు సిద్ధమయ్యేందుకే కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం సమయం లేచి చదువుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఉదయం అల్పాహారం నుండి మధ్యాహ్న, రాత్రి భోజనం, స్నాక్స్ ఇస్తున్నది, ఎలా ఉంది రుచికరంగా ఉంటుందా అడిగి తెలుసుకున్నారు. కరివేపాకు పారవేయకుండా భోజనంతోపాటు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా కనీసం ఒక గంట సమయం క్రీడలకు కేటాయించాలని, క్రీడలు ఆడటం వల్ల మనకు ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. క్రికెట్, ఫుట్ బాల్, బ్యాట్మెంటన్, వాలీబాల్ క్రీడలు ఆడేందుకు అవసరమైన కిట్లను శుక్రవారం వరకు గురుకులానికి అందజేయడం జరుగుతుందని అన్నారు. విద్యలో రెగ్యులర్ గా మనం వృద్ధిని సాధించాల్సి ఉంటుందని, మనతో మనం పోటీపడుతూ మన ఉన్నతికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం చేయగలం అనే ధైర్యం ఉండాలని, ఇదే మనలను ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. భయాన్ని జయించాలని, ఇందుకు ముందస్తు సన్నద్ధత, సానుకూల దృక్పథం ఉంటే భయం ఉండదని అన్నారు.రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల అంతా కలియ తిరిగి తెలంగాణ కావాల్సిన సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్ బ్లాక్స్, 2 హాల్స్, గ్యాప్స్ ఉన్న ప్రహారీ గోడ నిర్మాణానికి చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి, ఏన్కూరు మండల తహసీల్దార్ శేషగిరి రావు, ఎంపిడివో రమేష్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఊసే మరిచిన ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు... అల్లాడి పాల్ రాజ్



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

స్థానిక అయ్యప్ప కాలనీ నందు మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి మాల మహానాడు అధ్యక్షులు దేగల శివ అధ్యక్షత వహించటం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ మాట్లాడుతూ.... భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్ల అవుతున్న భద్రాచల నియోజక వర్గం లో ఉన్న ఎస్సీలకు పూర్తి స్వాతంత్రం రాలేదని, ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు భద్రాచల నియోజకవర్గంలో జీవిస్తున్న ఎస్సీల పట్ల వివక్షత కనిపిస్తుందని అన్నారు. భద్రాచల పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో అధికారుల పనితీరు అనుమానాలు కలిగిస్తున్నాయని, పదేళ్లు గడుస్తున్న ఇప్పటివరకు ఎస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తి కాకపోవడం ఎస్సీల సామాజిక అంశానికి భంగం కలిగేలా ఉందని అన్నారు. భద్రాచలంలో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనితీరుపై స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఉన్నత ప్రభుత్వ అధికారులు స్పందించి కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని డిమాండ్ చేశారు. పక్షంలో మాలమహానాడు ఆధ్వర్యంలో దశల వారి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో శాంతి రాజు, సామేలు ,వంశీ, శివ, రామకృష్ణ నాని, చీకటి దశమ్ బాబు, శీను మురికి శీను , తదితరులు పాల్గొన్నారు.



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి టి. రమ.

# పన్ను వసూళ్లలో పురోగతి అవసరం : బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పను వసూళ్లను పురోగతి అవసరం అని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు.బల్దియా పరిధి 21వ డివిజన్ ఎల్బీనగర్ గురువారం కొనసాగుతున్న పన్ను వసూళ్ల తీరును కమిషనర్ ఆకస్మికంగా క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి నిర్వహణ తీరును అధికారులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి రెవెన్యూ అధికారి షహజాది బేగం ఆర్ ఐ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.